సంపుటి 1, సంచిక 4

# న్యూ ఇండియా సమాచార్

» ఆగస్టు 15-31, 2020

ఉచిత పంపిణీ కోసం



బోధనా పద్ధతుల్లో
గణనీయమైన
మార్పులకు శ్రీకారం

## జాతీయ విద్యా విధానం:
## నవ శకానికి నాంది



# ఇప్పుడు దేశంలో అనేక రంగాల్లో అంతర్గతంగా పోరాడుతున్నాం!

- జులై 26 కార్గిల్ విజయ్ దివస్. 21 ఏళ్ళ కిందట ఇదే రోజు మన సైన్యం కార్గిల్ పోరులో విజయపతాకం ఎగురవేసింది. ఎలాంటి పరిస్థితుల్లో కార్గిల్ పోరు జరిగిందో భారత్ ఎన్నటికీ మరువదు.
- ఈ రోజుల్లో పోరు కేవలం సరిహద్దుల్లో జరగటం లేదు. దేశం లోపలే అనేక అంశాల మీద ఏకకాలంలో మనం పోరాడుతున్నాం. అందులో తన పాత్ర ఏమిటో ప్రతి పౌరుడూ/పౌరురాలూ నిర్ణయించుకోవాలి. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పోరాడుతున్న మన సైనికులను దృష్టిలో పెట్టుకొని మనం మన పాత్రలను నిర్ణయించుకోవాలి.
- ఇది వర్షాకాలం. పోయినసారి కూడా చెప్పాను, ఈ సమయంలో మురుగు వలన వ్యాధులు పెరుగుతాయని. ఆ తరువాత ఆస్పత్రులన్నీ కిక్కిరిశాయి. అందుకే పరిసరాల పరిశుభ్రత మీద దృష్టి పెట్టండి. అలాగే రోగనిరోధకశక్తి పెంచుకోవటానికి మూలికా ఔషధం లాంటివి తీసుకోండి. కరోనా సంక్షోభ సమయంలో మనల్ని మనం ఇతర వ్యాధుల నుంచి కాపాడుకోవాలి. పూర్తి సంరక్షణ పాటించినప్పుడే ఆస్పత్రుల చుట్టూ తిరిగే పని ఉండదు.
- కరోనా మీద దేశం సమైక్యంగా పోరాడిన తీరు అనేక భయాలు తప్పని రుజువు చేసింది. కోలుకుంటున్నవారి శాతం ఈ రోజు అనేక దేశాలకంటే ఎక్కువగా ఉంది. మరణాల శాతం అనేక దేశాలకంటే తక్కువగా ఉంది. అయితే ఒక్క ప్రాణం పోయినా అది బాధాకరమే. కరోనా మహమ్మారి వలన పెనుముప్పు మాత్రం తగ్గినట్టే.
- ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం. భారత చేనేత, హస్త కళలు వందలాది సంవత్సరాల చరిత్రను సొంతం చేసుకున్నాయి.
- ఇటీవలే సురినామే కి అధ్యక్షుడయ్యారు శ్రీ చంద్రికా ప్రసాద్ సంతోఖి. ఆయన భారత్ కు మిత్రుడు. 2018 లో ఆయన భారతీయ మూలాలున్న వ్యక్తుల పార్లమెంటరీ సదస్సులో పాల్గొన్నారు. సంతోఖి వేద మంత్రాలతో పదవీ ప్రమాణం చేశారు. సంస్కృతంలో ప్రసంగించారు.
- బీహార్, ఒరిస్సాలలో అనేక ప్రాంతాలు వరదల కారణంగా కష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. అలాంటి సమయాల్లో ప్రభుత్వాలు, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు, విపత్తు సహాయక బృందాలు, స్వయం సహాయక బృందాలు ఉమ్మడిగా కృషిచేస్తూ అన్ని రకాల సహాయ కార్యక్రమాలూ చేపడుతున్నాయి.
- మన దేశం సాధించిన సర్వోత్కృష్ట స్థితికి కారణం జాతి నిర్మాణంలో ఎందరో మహాత్ములు తమ జీవితాలను ధారపోసి పట్టుదలతో పూనిన తపస్సే. అలాంటి మహాత్ములలో ఒకరు లోకమాన్య తిలక్. 2020 ఆగస్టు 1న లోకమాన్య తిలక్ గారి నూరవ వర్ధంతి. ఆయన జీవితం మనందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం. అది మనకెంతో నేర్పుతుంది.
- కొద్ది రోజుల్లో పవిత్రమైన రక్షాబంధన్ పండుగ జరుపుకోబోతున్నాం. అనేకమంది ప్రజలు, సంస్థలు రక్షాబంధన్ ని విభిన్నంగా జరుపుకోవాలనుకుంటున్నట్టు గమనించాను. ఈ పండుగను "స్థానికతకోసం గొంతెత్తుదాం" అనే నినాదానికి జోడించటం నిజం.

ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మన్ కీ బాత్ వినండి.

న్యూ ఇండియా
# సమాచార్
సంపుటి 1 సంచిక 4
ఆగస్టు 15-31, 2020

## విషయ సూచిక

» 1 క్విట్ ఇండియా ఉద్యమం ఆగస్టు 8, 1942 » Pg. 03
» 2 సంక్షిప్త వార్తలు » Pg. 04-05
» 3 370వ అధికరణం రద్దు అనంతర జమ్మూ, కశ్మీర్: మారుతున్న ముఖచిత్రం » Pg. 06-08
» 4 సానుకూల వైఖరి: మారుతున్న భారత్ » Pg. 9
» 5 ఆహారం, ఉపాధి: జికెఆర్ఎ, పిఎంజికెవై » Pg. 10-12
» 6 ప్రత్యేక నివేదిక: డిజిటల్ ఇండియా » Pg. 13-15
» 7 జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్: సరిహద్దుల్లో ప్రధాని, రక్షణ మంత్రి » Pg. 16-17
» 8 ముఖచిత్ర కథనం: జాతీయ విద్యా విధానం » Pg. 18-23
» 9 కరోనాపై పోరాటం » Pg. 24-26
» 10 అంతర్జాతీయంగా ప్రధాని » Pg. 27-29
» 11 ఆర్థిక పునరుజ్జీవనం: స్వయం సమృద్ధ భారత్ » Pg. 30-31
» 12 వైఫై స్టేషన్లు: డిజిటల్ భాగస్వామ్యం » Pg. 32-33
» 13 సంస్కృతి: రామాలయం » Pg. 34-35
» 14 విశ్వాసం: కేదారనాథ్ ధామం » Pg. 36

**ముద్రణ, ప్రచురణ**
సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఓసి
ఆన్ బిహాఫ్ ఆఫ్ బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్
**ముద్రణ ప్రదేశం:** Infinity Advertising Services Pvt. Ltd., FBD-One Corporate Park, 10th floor, New Delhi-Faridabad, NH-1, Faridabad-121003
**ప్రచురించిన వారు బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003**

**సంపాదకుడు**
కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**
వినోద్ కుమార్

**అసోసియేట్ ఎడిటర్**
శరత్ కుమార్ శర్మ

**సీనియర్ ఆర్టిస్ట్**
రవీంద్ర కుమార్ శర్మ

NEW INDIA SAMACHAR


**ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్**
**DELTEL/2020/78829**

# సంపాదకీయం

న్యూ ఇండియా సమాచార్ పక్ష పత్రిక ఈ సారి 74వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాను, మహాత్మా గాంధీ పిలుపు మేరకు 1942 ఆగస్టు 8న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం 78వ వార్షికోత్సవం సందర్భంగాను విడుదలవుతోంది.

హరిజన్ పత్రికకు వ్యాసాలు రాసి యంగ్ ఇండియా వార పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు కూడా నెరపిన మన జాతిపితకు నివాళి ఈ సంచిక.

'న్యూ ఇండియా సమాచార్' అన్ని ప్రభుత్వ కార్యక్రమాల గురించి, ప్రజల జీవితాలను సుసంపన్నం చేయటంలో పథకాల ఫలితాల గురించి తెలియజేస్తుంది. మంత్రిమండలి కీలక నిర్ణయాలను కూడా పత్రిక ప్రధానంగా ప్రస్తావిస్తుంది. సందర్భానుసారం అనేక అంశాలను వివరిస్తూ, భారత కథ, మన్ కీ బాత్ గురించి కూడా తెలియజేస్తుంది.



ఈ పత్రిక అన్ని గ్రామపంచాయితీలకు, సమితి కార్యాలయాలకు, జిల్లా పరిషత్ లకు, వాటి సభ్యులకు, ఎమ్మెల్యేలకూ ఎంపీలకూ, న్యాయవిభాగానికీ, జర్నలిస్టులకూ పంపిణీ అవుతుంది.

ఇది ప్రభుత్వానికి బాకా ఊదదు. పైగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అనేక ఇతర పనులకు సంబంధించిన సమాచారం అందించే పత్రిక ఇది.

(K.S. DHATWALIA)




# స్వాతంత్ర్య సమర యోధుల!

## కలలు సాకారమయ్యేలా జీవించాల్సిన సమయం ఇది


**ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ''కరేంగే ఔర్ కర్ కే రహేంగే'' (చేద్దాం, చేసి తీరదాం) పిలుపు జాతిపిత మహాత్మాగాంధీ ఇచ్చిన విజయమో వీరస్వర్గమో అనే నినాదానికి దగ్గరగా ఉంది. మన స్వాతంత్ర్య సమరయోధుల కలలను నిజం చేయాల్సిన సమయమిది.**

మహాత్మా గాంధీ 1942 ఆగస్టు 8న ఆగస్టు క్రాంతి మైదానంలో ఇచ్చిన పిలుపు ''విజయమో, వీర స్వర్గమో'' పిలుపుతో బ్రిటిష్ వాళ్ళ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొంటున్న నాయకులందరినీ అరెస్టు చేశారు. ఈ పిలుపు చరిత్రాత్మక ఆగస్టు విప్లవానికి ఆరంభం.

ఆగస్టు విప్లవ స్మారకంగా ప్రధాని నరేంద్ర మోదీ ''సంకల్ప్ సే సిద్ధి'' (పట్టుదలతో సాధన) ను ప్రస్తావించారు. దేశం 75వ స్వాతంత్ర్య దిన వేడుకలలో భాగంగా 2017-2022 మధ్య దేశాన్ని అవినీతి రహితంగా మార్చటం, పేదల సాధికారత, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, పౌష్టికాహార లోపం నుంచి విముక్తి, మహిళా సాధికారత, నిరక్షరాస్యతా నిర్మూలన సాధిద్దామన్నారు.

1942 లో గాంధీజీ తన క్విట్ ఇండియా ప్రసంగంలో ''మనం అధికారం కోసం పాకులాడటం లేదు. భారత స్వాతంత్ర్యం కోసం మనది అహింసా పోరాటం'' అన్నారు. హరిజన్ పత్రిక 1942 మే సంచికలో ఇలా రాశారు. ''భారత్ ను దేవుడికి.. లేదా ఆధునిక భాషలో చెప్పాలంటే అరాచకానికి వదిలెయ్యండి. అప్పుడు పార్టీలన్నీ కుక్కల్లా పోట్లాడుకుంటాయి, లేదా నిజమైన బాధ్యత ఎదురైతే తగిన ఒప్పందానికి వస్తాయి'' అని.

ప్రస్తుత సందర్భంలో ప్రధాని ఇచ్చిన కొత్త పిలుపు ''చేద్దాం, చేయిద్దాం'' కూడా అదే భావనను ప్రతిధ్వనిస్తోంది.




**గాంధీజీ డూ ఆర్ డై పిలుపు మీద తపాలా బిళ్ళ**

ఇది ఏ ఒక్క పార్టీ లేదా ప్రభుత్వపు నిర్ణయమో కాదని, 130 కోట్లకు పైబడ్డ దేశ ప్రజల సంకల్పమని కూడా ప్రధాని అన్నారు.

మన స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేయాల్సిన తరుణమిది. ■

# జమ్మూ, కాశ్మీర్ లో వ్యూహాత్మక వంతెనలు జాతికి అంకితం

జమ్మూ, కాశ్మీర్ లో అంతర్జాతీయ సరిహద్దులను, వాస్తవాధీన రేఖను అనుసంధానం చేసే రహదారులు, వంతెనలు అభివృద్ధి చేసే క్రమంలో రక్షణ శాఖా మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆరు ప్రధాన వంతెనలను 2020 జులై 9న వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతికి అంకితం చేశారు.

వాటిలో రెండు వంతెనలు కథువా జిల్లా తార్నా నాలా మీద కాగా, నాలుగు వంతెనలు అఖ్నూర్-జమ్మూ జిల్లాలోని అఖ్నూర్-పల్లన్ వాలా రోడ్డు మీద ఉన్నాయి. మొత్తం రూ. 43 కోట్లతో నిర్మించిన ఈ వంతెనల పొడవులు 30 నుంచి 300 మీటర్ల వరకు ఉన్నాయి.


గడిచిన రెండేళ్లలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సరిహద్దు రహదారి సంస్థ దాదాపు 2200 కిలో మీటర్ల రోడ్డు చెక్కింది. 4200 కిలో మీటర్ల రోడ్డు ఉపరితలం సరి చేసింది. 5800 మీటర్ల మేర శాశ్వత



వంతెనలు నిర్మించింది.

సాయుధ సైనిక సిబ్బంది విషయంలో రక్షణ మంత్రిత్వ శాఖ మరో ప్రధాన నిర్ణయం తీసుకుంది. పదేళ్ళ లోపు సర్వీస్ పూర్తి చేసిన వారికి అనారోగ్య కారణాలతో పెన్షన్ అందుకునే వెసులుబాటు ఇచ్చారు. 2019 జనవరి 4న లేదా ఆ తరువాత సర్వీసులో ఉన్న సాయుధ దళాల సిబ్బందికి ఇది వర్తిస్తుంది. ■

## రోజుకు లక్ష కుళాయిలు



జల్ జీవన్ మిషన్ ఇంటింటికీ త్రాగునీరందిస్తోంది. లాక్ డౌన్ మొదటి సడలింపు నాటి నుంచి ఇప్పటి వరకు 45 లక్షల కనెక్షన్లు ఇచ్చారు. ఆ విధంగా 2019 ఆగస్టులో ప్రారంభమైన జల్ జీవన్ మిషన్ కింద రోజుకు లక్ష ఇళ్ళకు కుళాయిలు సమకూరుతున్నాయి. 2019-20 లోని 7 నెలల కాలంలో దాదాపు 84.83 లక్షల గ్రామీణ గృహాలకు కుళాయిలు ఏర్పాటయ్యాయి.

దేశంలో 24.9 కోట్ల గ్రామీణ గృహాలు ఉండగా వాటిలో 3.23 కోట్ల ఇళ్ళకు ఇప్పటికే కుళాయి కనెక్షన్లున్నాయి. 2020-21లో జల్ జీవన్ మిషన్ అమలుకోసం రూ. 23,500 కోట్లు కేటాయించబడ్డాయి. 2020 జులై 23న మణిపూర్ లో నీటి సరఫరా పథకానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. రూ. 3,000 కోట్లతో అమలుచేస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి ప్రస్తావిస్తూ, గ్రేటర్ ఇంఫాల్ తో బాటు రాష్ట్రంలోని 25 చిన్నపట్టణాలు, 1700 గ్రామాలు లబ్ధి పొందుతాయన్నారు. ■

## వీధి వ్యాపారులకు లబ్ధి చేకూర్చే పిఎం స్వనిధి యాప్

కొత్తగా ప్రారంభించిన పిఎం స్వనిధి యాప్ ద్వారా వీధి వ్యాపారులు ఇప్పుడు రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అంతకు ముందు వెబ్ పోర్టల్ ద్వారా మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ యాప్ సాయంతో ఈ-కెవైసి ద్వారా తన అప్పు విషయం ఎక్కడిదాకా వచ్చిందో తెలుసుకోవచ్చు. ఈ యాప్ కృత్రిమ మేధ సాయంతో పని చేస్తుంది. 2020 జూన్ 1న ప్రారంభమైన ఈ పథకం కింద వీధి వ్యాపారులు గరిష్ఠంగా రూ. 10,000 వరకూ అప్పు తీసుకోవచ్చు. రూ. 5000 కోట్లు కేటాయించిన ఈ పథకం కింద ఇప్పటివరకూ 2.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 48,000 మందికి ఆమోదం లభించింది. ■

## మహిళా సైనికాధికారులకు శాశ్వత కమిషన్

భారత సైన్యంలోని మహిళా అధికారులకు శాశ్వత కమిషన్ కోసం రక్షణ మంత్రిత్వశాఖ 2020 జూన్ 23న లాంఛన పూర్వకంగా ప్రభుత్వ మంజూరు లేఖ ఇచ్చింది. ఈ ఉత్తర్వుల ద్వారా భారత సైన్యంలోని పది విభాగాల షార్ట్ సర్వీస్ కమిషన్డ్ (ఎస్.ఎస్.సి) మహిళా అధికారులకు శాశ్వత కమిషన్ ఏర్పాటవుతుంది. అందులో ఇప్పటికే ఉన్న జడ్జ్ అండ్ అడ్వొకేట్ జనరల్, ఆర్మీ ఎడ్యుకేషనల్ కోర్ విభాగాలకు తోడుగా ఆర్మీ ఎయిర్ డిఫెన్స్(ఎఎడి) గా, సిగ్నల్స్, ఇంజనీర్స్, ఆర్మీ ఏవియేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఇఎంఇ), ఆర్మీ సర్వీస్ కోర్ (ఎ.ఎస్.సి), ఆర్మీ ఆర్డ్ నెన్స్ కోర్, ఇంటలిజెన్స్ కోర్ ఉంటాయి.

## లక్ష్యానికి ముందే రెట్టింపైన పులుల సంఖ్య



పులుల సంఖ్య లెక్కింపులో భారత్ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పింది. 2006లో పులుల సంఖ్య 1,411గా ఉండేది. తొమ్మిదేళ్ళ కిందట సెంట్ పీటర్స్ బర్గ్ లో జరిగిన ఒక కార్యక్రమంలో దేశంలోని పులుల సంఖ్య 2022 నాటికి రెట్టింపు చేయాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. కానీ, 2018 నాటికే అది 2967కు చేరింది. గిన్నీస్ ప్రపంచ రికార్డుల ప్రకారం 121,337 చదరపు కిలో మీటర్లలోని 141 వేరు వేరు ప్రాంతాల్లోని 26,838 చోట్ల కెమెరాలు బిగించారు. వీటి ఫొటోల సాయంతో 2461 పులులను (పిల్లలు కాకుండా) గుర్తించారు. 2020 జులై 28న సమగ్రమైన నివేదిక విడుదల చేసిన సందర్భంగా కేంద్ర పర్యావరణ శాఖా మంత్రి ప్రకాశ్ జావడేకర్ మాట్లాడుతూ, ''పులుల సంపద భారత్ కు గర్వకారణం. ప్రపంచ పులుల సంఖ్యలో 70% ఇప్పుడు భారత్ లో ఉన్నాయి. పులుల అభయారణ్యాల నిర్వహణ దిశలో పులులు ఉన్న 13 దేశాలతో కలిసి పని చేయటానికి సిద్ధంగా ఉన్నాం'' అన్నారు. ■

## 63% పూర్తయిన బ్రాడ్ గేజ్ విద్యుదీకరణ



రైల్వేలు 40,000 కిలో మీటర్లకు పైగా రైలుమార్గాన్ని విద్యుదీకరించాయి. ఇప్పటిదాకా బ్రాడ్ గేజ్ మార్గాల్లో 63% పూర్తి చేశాయి. ఇందులో మెచ్చుకోదగ్గ విషయమేంటంటే, 2014-2020లో కేవలం 3,835 కిమీ మాత్రమే పూర్తికాగా 2014-2020 మధ్యకాలంలో 18,605 కి.మీ. పూర్తయింది. 2020-21లో 7000 కిమీ లక్ష్యం కాగా, 2023 నాటికి అన్ని బ్రాడ్ గేజ్ మార్గాల్లో విద్యుదీకరణ పూర్తిచేయాలని యోచిస్తోంది. ■

## 82% తగ్గిన ట్రిపుల్ తలాక్ కేసులు

ట్రిపుల్ తలాక్ కు వ్యతిరేకంగా చట్టం చేసి ఏడాది గడిచింది. అప్పటినుంచి ఇప్పటిదాకా ట్రిపుల్ తలాక్ కేసుల్లో 82% తగ్గుదల నమోదైంది. ఎక్కడైనా అలాంటి ఘటన జరిగినా, చట్టం తన పని తాను చేసింది. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న మోదీ ప్రభుత్వం ముస్లిం మహిళలకూ సమానంగా అభివృద్ధి ఫలాలు అందాలని ఆశిస్తూ వచ్చింది. గడిచిన ఆరేళ్లలో 3 కోట్ల 8 7లక్షల మంది మైనారిటీ విద్యార్థులకు రకరకాల స్కాలర్ షిప్పులు అందించగా అందులో 60 శాతం మంది బాలికలున్నారు. ■



# నూతన వైభవాన్ని సంతరించుకొంటున్న జమ్మూ, కశ్మీర్, లద్దాఖ్

**370వ అధికరణం రద్దు చేసి ఏడాది గడిచాక మహిళలు, వాల్మీకులు, గూర్ఖాలు సాధికారత పొందటమే కాదు.. ఈ ప్రాంతం సరికొత్త అభివృద్ధి పథాన సాగుతోంది.**

జమ్మూ-కశ్మీర్ లో మార్పు స్పష్టంగా కనబడుతోంది. హాజియా ఫాతిమా బానూ అనే మహిళా రైతు తన వినూత్న సాగు పద్ధతులతో ఉత్తమ రైతు సహా అనేక పురస్కారాలందుకుంది. తన భర్త, వ్యవసాయ శాఖ అందించిన మద్దతుతో పెద్ద ఎత్తున కూరగాయలు పండించి మార్కెట్ లో అమ్మగలిగింది. ఇప్పుడామె తన భర్తకు సాయంగా ఉంటూనే లద్దాఖ్ లో అనేకమంది మహిళలకు ఆదర్శంగా మారింది. జమ్మూ, కశ్మీర్, లద్దాఖ్ అంతటా స్ఫూర్తిదాయకమైన ఇలాంటి వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. ఒకప్పుడు తీవ్రవాదంతో ఛిన్నాభిన్నమైన జమ్మూ, కశ్మీర్ లో అలాంటి వారు అరుదుగా కనబడేవారు. కానీ, 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370వ అధికరణం రద్దయ్యాక ఇప్పుడు ఈ ప్రాంతంలో సరికొత్త ఉషోదయం ప్రారంభమైంది.

ఒక చరిత్రాత్మక తప్పిదాన్ని సరిదిద్దటానికి ఇదొక చరిత్రాత్మక చర్య అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభివర్ణించారు. గడిచిన 70 ఏళ్లలో 370వ అధికరణం సిక్కులు, బౌద్ధులు తదితర అనేక సమూహాల పట్ల వివక్షను ప్రేరేపించింది.

అంతకుముందు బాల్య వివాహాల నిరోధక చట్టం, విద్యాహక్కు చట్టం, భూసమీకరణ చట్టం, బహుళవైకల్య

## సంస్కరించే ప్రభుత్వం

» లఖాన్ పూర్ సుంకం రద్దు – జమ్మూ, కశ్మీర్ లో ఒక దేశం-ఒక పన్ను అమలు

» భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోర్టుల నుంచి కార్యనిర్వహణ అధికారులకు బదలీ; 77మంది సబ్ రిజిస్ట్రార్ల నియామకం, ఈ-స్టాంపింగ్ నిబంధనల రూపకల్పన

» విద్యుత్ విభాగం విభజన; 5 కార్పొరేషన్ల ఏర్పాటు

» పరిశ్రమలు, పర్యాటకం, ఆర్థిక, పోలీసు విభాగాలలో నిర్మాణాత్మక సంస్కరణలు

» స్వచ్ఛమైన పాలన అందించడానికి, అవినీతి నిరోధకశాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవినీతిని అరికట్టే చర్యలు, అనేకమంది ఆర్థిక నేరస్తులకు అరదండాలు

» బాక్ టు విలేజెస్ (గ్రామాలకు తిరిగి వెళదాం) అనే విశిష్ట కార్యక్రమం ద్వారా ప్రతి గెజిటెడ్ అధికారీ కేటాయించిన పంచాయితీ సమితిలో రెండు పగళ్ళు, ఒక రాత్రి గడిపేలా చేయటం

» మున్సిపాలిటీలకు విధులు, కార్య నిర్వాహకులు, నిధుల సంక్రమణ. మున్సిపల్ సంస్థల ఆర్థిక అధికారాల పరిమితి రూ. 20 కోట్లకు పెంపు

## ముందెన్నడూ లేని అభివృద్ధి

» ప్రధాన మంత్రి అభివృద్ధి పథకం పనులు వేగం పుంజుకున్నాయి; 2018 జూన్ లో వ్యయం 26% కాగా 2020 జూన్ లో 54%కి పెరిగింది.

» జమ్మూలో ఐఐటి సొంత క్యాంపస్ లో నడవటం మొదలైంది; జమ్మూ ఎయిమ్స్ పనులు ప్రారంభమయ్యాయి

» 467 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలోనే ఎత్తయినదిగా పేరొందిన రైల్వే వంతెన చీనాబ్ నది మీద రాబోతోంది. ప్రధాన మంత్రి అభివృద్ధి పథకం కింద వచ్చే ఏడాది పూర్తి అవుతుంది.

» నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ప్రాజెక్టులకోసం జమ్మూ, కశ్మీర్ మౌలిక వసతుల అభివృద్ధి ఆర్థిక సంస్థ (జె.కె.ఐ.డి.ఎఫ్.సి) ఏర్పాటు; దశాబ్ద కాలంనాటి 2273 ప్రాజెక్టులకు రూ. 5,979 కోట్ల కేటాయింపు; 506 ప్రాజెక్టుల పూర్తి; రూ. 2,256 కోట్లతో 2021నాటికి 963 ప్రాజెక్టుల పూర్తి

» అనేక జలవిద్యుత్ ప్రాజెక్టుల వేగవంతం. 1000 మెగావాట్ల పాకాల్ దుల్ ప్రాజెక్టు కాంట్రాక్టులు, 624 మెగావాట్ల కిరు కేటాయింపు

» రూ. 3,500 కోట్ల విలువ చేసే 213 విద్యుత్ సరఫరా, పంపిణీ ప్రాజెక్టుల పనులు చేపట్టగా, ఇప్పటికే 128 పూర్తి

» జమ్మూ, శ్రీనగర్ లకు మెట్రో ప్రాజెక్ట్; రూ. 10,599 కోట్లతో సవివరమైన ప్రాజెక్ట్ రిపోర్ట్

చట్టం, వృద్ధుల చట్టం, పునర్విభజన చట్టం, విజిల్ బ్లోయర్ రక్షణ చట్టం, గిరిజనుల సాధికారతా చట్టాలు, జాతీయ మైనారిటీ కమిషన్, ఉపాధ్యాయ విద్య జాతీయ మండలి లాంటివి 370వ అధికరణం కారణంగా జమ్మూ, కాశ్మీర్ లో అమలు చేయటం కుదిరేది కాదు. అది రద్దయ్యాక 40,000 కు పైగా పంచ్ లు, సర్పంచ్ లు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొంటున్నారు.

''ఏళ్ల తరబడి కొన్ని స్వార్థ శక్తులు భావోద్వేగపు బెదరింపులకు పాల్పడుతూ ప్రజల సాధికారతను పట్టించుకోలేదు. జమ్మూ, కశ్మీర్ ఇప్పుడు వాళ్ళ శృంఖలాల నుంచి విముక్తి పొందింది. సరికొత్త ఉషోదయం, మెరుగైన భవిష్యత్తు ఎదురుచూస్తున్నాయి!'' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయి. అవేంటో ఒకమారు చూద్దాం:

ఆర్టికల్ 370, 35ఎ జమ్మూ-కశ్మీర్ కి ఇచ్చింది వేర్పాటువాదం, తీవ్రవాదం, బంధుప్రీతి, పెద్దఎత్తున అవినీతి తప్ప మరేమీ లేదు. ఈ రెండు ఆర్టికల్స్ ను పాకిస్తాన్ ఆయుధంలా వాడుకొని కొందరి ఉద్వేగాలను రెచ్చగొట్టింది. గడిచిన మూడు దశాబ్దాల్లో దీనివల్ల దాదాపు 42,000 మంది ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్నారు. జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్ లలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. వ్యవస్థలో ఈ లోపాన్ని సరిదిద్దిన తరువాత జమ్మూ-కశ్మీర్ ప్రజలకు మెరుగైన వర్తమానం మాత్రమే కాదు, ఉజ్వల భవిష్యత్తు కూడా ఉంటుంది.

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



## ఉపాధి, నైపుణ్యశిక్షణ

» 10,000 ఖాళీల భర్తీ కోసం అతిపెద్ద నియామకాల డ్రైవ్; ప్రత్యేక నియామకాల నిబంధనల రూపకల్పన, త్వరలో మరో 25,000 ఉద్యోగాలు

» జమ్మూ-కశ్మీర్ లో హిమాయత్ పథకం అమలు తీరును 'మన్ కీ బాత్' లో ప్రశంసించిన ప్రధాని, 74324 మంది అభ్యర్థుల శిక్షణకు ఆమోదం, గత రెండేళ్ళలో శిక్షణా కేంద్రాలు మూడు రెట్ల పెంపు

» ప్రపంచ పెట్టుబడుల శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలు, రూ.13600 కోట్ల విలువ చేసే 168 అవగాహనా ఒప్పందాల మీద సంతకాలు; పరిశ్రమల కోసం 6000 ఎకరాల గుర్తింపు, 37 పారిశ్రామికవాడల ఏర్పాటుకు భూమి బదలీ



» అనేక సంవత్సరాల తరువాత పంచాయితీ ఎన్నికలు, వోటింగ్ లో పాల్గొన్నవారు 74.1%

» జమ్మూ-కశ్మీర్ లో మొదటిసారిగా సమితి అభివృద్ధి మండలుల ఎన్నికలు, 98.3% మంది వోటింగ్ ■

## రద్దు చేసిన చట్టాలు

- అన్ని వివక్షాపూరితమైన రాష్ట్ర చట్టాలు రద్దు చేయటమో, సవరించటమో జరిగింది. ఎస్సీ, ఎస్టీలు, అటవీ సంచార జీవులు, బాలురు, వృద్ధుల రక్షణ హక్కు లాంటి పురోగామి చట్టాలతో సహా 170 కి పైగా కేంద్ర చట్టాలు ఇప్పుడు వర్తిస్తాయి.
- విద్యా హక్కు, సేకరించిన భూమికి న్యాయమైన పరిహారం లాంటి చట్టాలను ఇప్పుడు మిగిలిన భారతీయపౌరులందరితో సమానంగా జమ్మూ-కశ్మీర్ ప్రజలు అనుభవిస్తున్నారు. మొదటి సారిగా క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యం వేళ్ళూనుకుంది. రోషిణి చట్టం ఉపసంహరించబడింది.
- ప్రజల ప్రయోజనాలు కాపాడటానికి స్థిర నివాస చట్టం అమలు. గతంలో శాశ్వత నివాస ధ్రువపత్రం పొందినవారంతా నివాస ధ్రువపత్రాలకు అర్హులు. గతంలో పశ్చిమ పాకిస్తాన్ శరణార్థులు, గూర్ఖాలు, పారిశుద్ధ్య కార్మికులు, రాష్ట్రం వెలుపల పెళ్ళిచేసుకున్న మహిళల విషయంలో వివక్ష ఉండేది.
- మాజీ మంత్రుల మితిమీరిన అధికారాల తొలగింపు, రాజకీయ నాయకుల పెన్షన్లకు గరిష్ఠ పరిమితి

## లబ్ధిదారు ఆధారిత పథకాలు

- యాపిల్ కు విశిష్టమైన మార్కెట్ జోక్యం పథకం, డిబిటి ద్వారా గిట్టుబాటు ధరల చెల్లింపు. కేంద్ర సేకరణ సంస్థ ద్వారా రవాణా వలన మార్కెట్ స్థిరీకరణ
- ప్రధాన పథకాలైన సౌభాగ్యలో 100% లక్ష్య సాధన, 3,57,405 మందికి లబ్ధి
- పిఎం ఉజాలా యోజన: 12,60,685 మంది లబ్ధిదారులు; ఉజాలా: 15,90,873 మంది లబ్ధిదారులు
- సమీకృత సామాజిక భద్రత (రాష్ట్ర పథకం): 5,92,333 మంది లబ్ధిదారులు
- మిషన్ ఇంద్రధనుష్ (జమ్మూ): 1353 మంది పిల్లలకు, 381మంది గర్భిణులకు టీకాలు
- జిఐఎస్ఎ కింద మిషన్ ఇంద్రధనుష్ ఆకాంక్షాయుత జిల్లాలు (బారాముల్లా, కుప్వారా): 2259 మంది పిల్లలు, 320 మంది గర్భిణులకు టీకాలు
- స్వచ్ఛ భారత్ మిషన్ లో జమ్మూ, కశ్మీర్ ముందడుగు. 100% బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటన
- రాష్ట్ర ప్రభుత్వ ఐఎస్ఎస్ఎస్ పథకం సహా ఏడాదిలో పెన్షన్ ప్రయోజనాలు 7,42,781మందికి విస్తరింపు, 4,76,670 మందికి మైనారిటీ ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలు
- ఆయుష్మాన్ భారత్ పథకం కింద 11.41 లక్షల మందికి గోల్డ్ కార్డులు, 3,48,370 కుటుంబాలకు లబ్ధి
- పిఎంఎవై (జి) : 77252 ఇళ్ళ మంజూరు (2020 జూన్); పిఎమ్ఎవై (యు): జూన్ లో మంజూరైన వాటిలో 92% లక్ష్యం, నిరుడు మార్చిలో 41%. 72730 ఇళ్ళ మంజూరు (2020 జూన్)
- పిఎం కిసాన్ యోజన అమలులో జమ్మూ, కశ్మీర్ ముందంజ; కేవలం ఏడాదిలో 9.86 లక్షల మందికి లబ్ధి.



# ప్రజల కోసం

## స్వావలంబన దిశగా అడుగులు

జార్ఖండ్ లోని బొకారో జిల్లాలో ఐదుగురు స్నేహితులు బయోఫ్లోక్ పద్ధతిలో ప్రారంభించిన చేపల పెంపకం ఒక స్ఫూర్తిదాయకమైన కథగా మారింది. ఇది అనేక మందికి ఉద్యోగాలు



కల్పించింది. ఈ పని వారి డబ్బు సంపాదనకు దోహదకారిగా మాత్రమే కాకుండా, పరస్పర సహకారానికి ప్రేరణగా కూడా ఉపయోగపడుతోంది. ఈ పద్ధతిలో చేపల పెంపకానికి 10 వేల లీటర్ల నీటితో కూడిన చెరువు అవసరం. దాని వ్యయం సుమారు రూ. 40,000. దానికి అవసరమైన మిగిలిన వస్తువులు అన్నిటినీ పొరుగున ఉన్న పశ్చిమ బెంగాల్ నుంచి తెచ్చారు. ఈ పద్ధతిలో 3-4 నెలలకు ఓసారి మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల చేపలను సాగు చేయవచ్చని ఈ గ్రూపు సభ్యుల్లో ఒకరైన సోమనాథ్ గిరి చెప్పారు.

## గ్రామీణ భారతదేశంలో బాలికలకు స్ఫూర్తి

మధ్యప్రదేశ్ లోని భింద్ జిల్లాలో గల అజ్నాల్ గ్రామానికి చెందిన ఓ రైతు బిడ్డ రోష్నీ భదౌరియాది రోజువారీ పోరాటం. ఆమె పాఠశాలకు చేరుకోవడానికి ప్రతి రోజూ 24 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కేది.



అయితే, ఆమె ప్రయత్నాలు ఫలించి 10వ తరగతి బోర్డు పరీక్షలలో 400 మార్కులకు గాను 395 (98.9 శాతం) సాధించింది. రోష్నీ సాధించిన ఫలితం గ్రామీణ ప్రాంతంలోని బాలికలకు ఒక స్ఫూర్తి. ఆ గౌరవం మొత్తం తన తల్లిదండ్రులకు దక్కుతుందన్న రోష్నీ, ఇప్పుడు ఐఏఎస్ అధికారి కావాలని కోరుకుంటోంది. ''పట్టణ వాసుల కంటే తాను ఏ విధంగానూ తక్కువ కాదని మా కుమార్తె నిరూపిస్తుంది'' అని రోష్నీ తండ్రి పురుషోత్తం భదౌరియా, తల్లి సరితా భదౌరియా విశ్వాసం వ్యక్తం చేశారు.

## అనిత పాలిట వరమైన 'ఉజ్వల'

కుటుంబానికి ఆహారం వండి పెట్టడానికి మట్టి పొయ్యి (చుల్హా) ని వెలిగించడం కోసం వర్షాల సమయంలో ఎండిన కలపను వెతకడం అనితా ముఖర్జీకి చాలా ప్రయాసతో కూడిన పని. ఆమె అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని పాసిఘాట్ నివాసి.అయితే, ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద సమకూర్చిన ఉచిత సిలిండర్లు ఆమె జీవితాన్ని మార్చేశాయి. ''ఎల్.పి.జి. సిలిండర్లు మాకు అందేలా చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలనుకుంటున్నాను'' అని అనిత ఆనంద దరహాసంతో చెప్పింది.

## గురుకులం ఓ ఉదాహరణగా నిలిచింది

సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకోవడానికి ఒక వాస్తవ ఉదాహరణ బెగుసరాయ్ లోని బిజిఎస్ఎస్. కోవిడ్-19 లాక్ డౌన్ సమయంలో విద్యార్థులు హాస్టళ్ళను ఖాళీ చేసినప్పుడు... ఆ సంస్థ డైరెక్టర్ బిఎస్ భరద్వాజ్ నీటిని నిల్వ చేయడానికి ఉపయోగించే పెద్ద కంటైనర్లలో కూరగాయల మొక్కలు పెంచడం ప్రారంభించారు. వర్షపు నీటి సంరక్షణనూ చేపట్టారు. ఈ ప్రయత్నంతో ఇప్పుడీ సంస్థ ఏడాదికి కోటిన్నర లీటర్ల నీటిని ఆదా చేయగలుగుతుంది. ఇంకా స్థానిక మార్కెట్లలో కూరగాయలనూ అమ్మగలుగుతుంది. ■



# పేదలకు ముంగిట్లోనే


# ఆహారం, జీవనోపాధి



'జాన్ హై తో జహాన్ హై' నుంచి 'జాన్ భీ ఔర్ జహాన్ భీ'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన నాటి నుంచి బాధిత ప్రజలకు క్రమం తప్పని సరఫరాల ద్వారా ప్రభుత్వం తన సంకల్పాన్ని చూపించింది.

కోవిడ్ -19 ప్రజల జీవితాలను దెబ్బతీయడం మాత్రమే కాకుండా వారి జీవనోపాధిని ప్రభావితం చేసింది. ప్రభుత్వం పేదలకోసం ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన (పి.ఎం.జి.కె.వై) కింద రూ. 1.70 లక్షల కోట్లతో ఉపశమన ప్యాకేజీని 2020 మార్చి 26న ప్రకటించింది. ఈ పథకం కింద... 80 కోట్ల మంది పేద ప్రజలు నెలకు 5 కేజీల గోధుమలు లేదా బియ్యం, వారు కోరుకున్న పప్పులు 1 కేజీ పొందుతారు. జన్ ధన్ ఖాతాదారులైన 20 కోట్ల మహిళలు నెలకు రూ. 500 చొప్పున పొందుతారు.13.62 కోట్ల కుటుంబాలకు లబ్ధి కలిగించడానికి ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. వేతనం రోజుకు రూ. 182 నుంచి రూ. 202కి పెరిగింది. 8 కోట్ల కుటుంబాలకు ఉజ్వల సిలిండర్లు ఉచితంగా అందుతాయి. మూడు కోట్ల సీనియర్ సిటిజన్లు, పేద వితంతవులు, పేద దివ్యాంగులు రూ. 1,000 చొప్పున పరిహారం పొందుతారు. ప్రస్తుతం అమల్లో ఉన్న పిఎం కిసాన్ యోజన పథకం కింద 8.7 కోట్ల మంది రైతులకు ఏప్రిల్ మొదటి వారంలోనే రూ. 2,000 చొప్పున ప్రభుత్వం చెల్లించింది.

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకాన్ని 2020 నవంబర్ చివరి వరకు పొడిగిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2020 జూన్ 30న ప్రకటించారు. ఇప్పుడా పథకం 81 కోట్ల మంది ప్రజలకు లబ్ధి చేకూరుస్తుంది. ఈ పథకం దీపావళి మరియు ఛాత్ పండుగల వరకు అమల్లో ఉంటుంది. ''ఈ పథకం కింద... ప్రతీ నెలా కుటుంబానికి ఒక కేజీ శనగ పప్పు, దానికి తోడు కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యునికీ 5 కేజీల




బియ్యం లేదా పిండి నవంబరు వరకు పంపిణీ అవుతాయి. దీనివల్ల ప్రభుత్వానికి అదనంగా రూ. 90,000 కోట్ల మేరకు వ్యయం అవుతుంది.'' అని ప్రధాన మంత్రి చెప్పారు.

రాష్ట్రాల విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్.డి.ఆర్.ఎఫ్)ని బలోపేతం చేయడానికి కేంద్రం వాటా నుంచి రూ. 11,002 కోట్లను ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకూ ముందుగానే విడుదల చేసింది.మహమ్మారి లక్షల మందిని నిరుద్యోగులను చేసినందున ప్రాణాలతో పాటు జీవనోపాధి కూడా మరో ఆందోళనకర అంశంగా ఉంది.ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం రూ. 1.50 లక్షల కోట్లను కేటాయించింది.ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.కు అదనంగా మరో రూ. 40 వేల కోట్లను 2020 మే 17న మంజూరు చేసింది. జూన్ 20న ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్ అభియాన్ (జి.కె.ఆర్.ఎ) పేరిట ఓ భారీ ఉపాధి- గ్రామీణ ప్రజా పనుల కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు మరో రూ. 50 వేల కోట్లు కేటాయించారు. ఈ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది.

జి.కె.ఆర్.ఎ.ను ఆవిష్కరించే సందర్భంలో ప్రధానమంత్రి ఈ మాటలన్నారు. ''కరోనా మహమ్మారి మధ్య గ్రామాల్లో నివశిస్తున్నప్పుడు మీరు ఎవరి వద్ద నుంచీ అప్పులు తీసుకోవలసిన అవసరం లేకుండా భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తోంది. పేదల ఆత్మగౌరవాన్ని మేము అర్థం చేసుకున్నాము. -శ్రమయేవ జయతే- అనే నానుడికి మీరు సాక్షులుగా నిలుస్తారు. మీకు పని కావాలి. మీకు ఉపాధి కావాలి''

## జి.కె.ఆర్.ఎ.కు బీహార్ లో శ్రీకారం

తిరిగి వచ్చిన వలస కార్మికులు భారీగా ఉన్న ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలు కల్పించడంకోసం ఇదొక ప్రయత్నం. ఈ కార్యక్రమం బీహార్ లోని ఖగారియా జిల్లా బెల్దౌర్ బ్లాకులో గల తెలిహార్ గ్రామం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభమైంది.కోవిడ్-19 వ్యతిరేక పోరాటంలో గ్రామీణ భారతం ఎంత ధృఢంగా నిలబడిందో... ఈ సంక్షోభ సమయంలో దేశం మొత్తానికి, ప్రపంచానికీ ఎలా స్ఫూర్తినిచ్చిందో ప్రధానమంత్రి నొక్కి చెప్పారు.

ఈ పథకాన్ని ఆవిష్కరించిన రోజును చారిత్రక సందర్భంగా పేర్కొన్న ప్రధానమంత్రి ''ఈ కార్యక్రమాన్ని మన శ్రామిక సోదరులు మరియు సోదరీమణులకు, యువతకు, గ్రామాల్లో నివశిస్తున్న సోదరీమణులు మరియు ఆడ బిడ్డలకు అంకితమిచ్చాం. ఈ కార్యక్రమం ద్వారా శ్రామికులు ఇంటికి దగ్గరగానే పని పొందాలన్నది మా ప్రయత్నం.'' అని చెప్పారు. జి.కె.ఆర్.ఎ. పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి రూ. 50,000 కోట్లు ఖర్చు చేయనున్నట్టు, ఉపాధి కోసం 25 పని ప్రాంతాలను గుర్తించినట్టు ప్రధానమంత్రి ప్రకటించారు.

## గ్రామీణ మౌలిక సదుపాయాల పెంపు

ఈ పథకం ఇంకా.. యువత, విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రతి గ్రామీణ కుటుంబానికీ అత్యంత వేగవంతమైన, చౌక ఇంటర్నెట్ వంటి

> ''భారత దేశం మొత్తం బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించబడింది. ఈ రోజు దేశంలోని ప్రతి గ్రామానికీ విద్యుత్ సరఫరా జరుగుతోంది. దాదాపు ప్రతి కుటుంబమూ విద్యుచ్ఛక్తితో అనుసంధానించబడింది. పేదల్లో కెల్లా నిరుపేద కుటుంబాల వంట గదుల్లోకి కూడా ఎల్.పి.జి. గ్యాస్ చేరింది. మంచి రోడ్ల తో ప్రతి గ్రామమూ అనుసంధానమైంది. ఇల్లు లేని ప్రతి పేదకూ మంచి ఇళ్లు అందించబడుతున్నాయి. ఇక మిగిలింది స్వచ్ఛమైన నీటికి ఉన్న భారీ కొరత; దాన్ని కూడా పూర్తి చేయడానికి నీటిసరఫరా చేసే పని మిషన్ మోడ్‌లో సాగుతోంది''
>
> **– ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



## ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ప్యాకేజీ

| పథకం | లబ్ధిదారుల సంఖ్య | నగదు మొత్తం |
|---|---|---|
| పిఎంజెడివైకి మద్దతు మహిళా ఖాతాదారులు | మొదటి దఫా – 20.65 కోట్లు<br>రెండో దఫా – 20.63 కోట్లు<br>మూడవ దఫా – 20.62 కోట్లు<br>(100 శాతం) | మొదటి కిస్తీ – 10,325 కోట్లు<br>రెండో కిస్తీ – 10,315 కోట్లు<br>3వ కిస్తీ – 10,312 కోట్లు |
| ఎన్.ఎస్.ఎ.పి.కి మద్దతు<br>(వృద్ధ వితంతువులు, దివ్యాంగులు, సీనియర్ సిటిజెన్లు) | 2.81 కోట్లు (100 శాతం) | రూ. 2,814 కోట్లు |
| పిఎం కిసాన్ కింద రైతులకు ముందస్తుగా చేసిన చెల్లింపులు | 8.94 కోట్ల మంది | రూ. 17,891 కోట్లు |
| భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు మద్దతు | 2.3 కోట్ల మంది | రూ. 4,313 కోట్లు |
| ఇపిఎఫ్ఒకి 24 శాతం కాంట్రిబ్యూషన్ | 0.66 కోట్లు | రూ. 996 కోట్లు |
| ఉజ్వల | తొలి విడత 7.48 కోట్ల మంది<br>రెండో విడత 4.48 కోట్ల మంది | రూ. 8,488 కోట్లు |
| **మొత్తం** | **42.84 కోట్ల మంది** | **రూ. 65,454 కోట్లు** |

**నోట్: 2020 జూన్ 19 వరకు లబ్ధిదారులకు నేరుగా బదిలీ చేసిన మొత్తం (రూపాయల్లో)**

అధునాతన సదుపాయాలను గ్రామీణ ప్రాంతాల్లో కల్పిస్తుందని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని వినియోగించడం ఇదే మొదటిసారి అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. అందువల్ల, ఫైబర్ కేబుల్ వేయడం మరియు ఇంటర్నెట్ సదుపాయం కూడా ఈ పథకంలో భాగంగా చేయడం జరిగింది. ఈ పనులు స్థానికంగా అందుబాటులో ఉన్న కార్మికుల ద్వారా జరుగుతాయి.

ఇప్పుడు రైతులు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరను కల్పించే వ్యాపారులతోనేరుగా అనుసంధానం కావచ్చు. స్వయం సమృద్ధ భారత దేశం కోసం సమాంతరంగా స్వావలంబనతో కూడిన రైతులు అవసరమని ప్రధాన మంత్రి చెప్పారు. వారు ఇప్పుడు మార్కెట్ తో నేరుగా అనుసంధానమవుతున్నారు. వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం 1 లక్ష కోట్ల రూపాయల పెట్టుబడిని సమకూర్చింది.

125 రోజుల ఈ కార్యక్రమం 116 జిల్లాల్లో 25 రకాల పనులు, కార్యకలాపాలపై కేంద్రీకరించి అమలు చేయబడుతుంది. 6 రాష్ట్రాల్లో తిరిగి వచ్చిన వలస కార్మికులు పెద్ద మొత్తంలో కేంద్రీకృతమై ఉన్న జిల్లాలివి. ఈ కార్యక్రమ సమయంలో చేపట్టే ప్రజా పనులకోసం రూ. 50,000 కోట్ల మేరకు వనరులు ఉంటాయి.

### ఉపాధి కల్పించనున్న రైల్వేలు

6 రాష్ట్రాల్లోని 116 జిల్లాల్లో అమలవుతున్న 'గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్ అభియాన్' ప్రగతిని రైల్వే శాఖ 2020 జూన్ 24న సమీక్షించింది. ఈ గుర్తించిన జిల్లాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని మౌలిక సదుపాయాల పనుల అమలును వేగవంతం చేయాలని జోనల్ రైల్వేలకు ఆదేశాలు అందాయి. ఈ పనుల్లోకి తీసుకునే వేలాది మంది కార్మికులకు 2020 అక్టోబర్ నాటికి సుమారు 8 లక్షల పని దినాల పాటు ఉపాధి దొరుకుతుంది. ఆయా జిల్లాల్లో సుమారుగా రూ. 1,800 కోట్లు ఖర్చు చేస్తారు. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకారం గత ఐదు వారాల్లో 2,20,413 పని దినాల ఉపాధి కల్పించి రూ. 737 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

### గ్రామీణ భారతానికి ప్రశంస

దేశం 6 లక్షల గ్రామాల సమాహారం. మూడింట రెండొంతుల జనాభా, అంటే సుమారు 80-85 కోట్ల మంది ప్రజలు గ్రామాల్లో నివశిస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్రామీణ ప్రజలను ప్రశంసిస్తూ "గ్రామీణ భారత దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా మీరు సమర్థవంతంగా నిరోధించారు. మన దేశ గ్రామాల్లోని జనాభా యూరప్ ఖండంలోని మొత్తం దేశాల జనాభా కంటే చాలా ఎక్కువ. అమెరికా, రష్యా మరియు ఆస్ట్రేలియా దేశాల్లోని మొత్తం జనాభాను కలిపినా కూడా మన గ్రామీణ ప్రజలే ఎక్కువ." అని చెప్పారు. ■

# దూసుకుపోతున్న స్వయం సమృద్ధ భారత్

**దేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు ముప్పుగా పరిణమించిన 59 మొబైల్ అప్లికేషన్లను ప్రభుత్వం నిషేధించినప్పుడు ప్రపంచమంతా మద్దతు ఇచ్చింది. ప్రభుత్వం చేసిన డిజిటల్ దాడిస్వయం సమృద్ధ డిజిటల్ కార్యక్రమానికి మార్గం సుగమం చేసింది. ఇది దేశాన్ని స్వావలంభన దిశగా నడిపించే ప్రధానమైన నిచ్చెన మెట్టు.**

2014 లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు, భారతదేశంలో డిజిటల్ యుగానికి మరింత ప్రోత్సాహాన్నిచ్చే ప్రయత్నంలో భాగంగా ఆయన ప్రభుత్వం 'డిజిటల్ ఇండియా'కు అంకురార్పణ చేసింది. ప్రపంచం మొత్తం కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొంటున్నప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ దేశాల నేతలతో 'వర్చువల్ సమావేశాలు' నిర్వహించారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై వారితో చర్చించారు. ఇది మోదీ ప్రభుత్వ




డిజిటల్ ఆర్థిక వ్యవస్థ డేటా ఎకానమీతో చేతిలో చేయి వేసిముందుకు సాగాల్సి ఉంటుందన్న విషయాన్ని మనమంతా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. డేటా సార్వభౌమత్వాన్ని మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. డేటా సంబంధిత సార్వభౌమాధికారం దేశం చేతిలో ఉండాలి. తద్వారా ఆ దేశం తన ప్రజల గోప్యతను పరిరక్షించగలుగుతుంది. భద్రత, రక్షణ మరియు గోప్యత లకు సంబంధించి డిజిటల్ వేదికలు సార్వభౌమాధికార దేశాల అభిప్రాయాలకు ప్రతిస్పందించేలా, జవాబుదారీగా మరియు సున్నితంగా ఉండాలి.

**– రవి శంకర్ ప్రసాద్,**
**సమాచార సాంకేతిక శాఖ మంత్రి**
(జి20 దేశాల డిజిటల్ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు)



## వెయ్యి కోట్ల డాలర్లకు సుందర్ పిచాయ్ హామీ





ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2020 జూలై 13న గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. కోవిడ్ -19 గురించి అవగాహనను విస్తృతం చేయడానికి, విశ్వసనీయమైన సమాచారాన్ని అందించడానికి గూగుల్ చేపట్టిన ప్రయత్నాలను సుందర్ పిచాయ్ ప్రధానమంత్రికి వివరించారు.

ఇండియాలో కోవిడ్-19పై జరుగుతున్న పోరాటంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని గూగుల్ సీఈవో ప్రశంసించారు. ఆన్ లైన్ విద్య పరిధిని విస్తరించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, స్థానిక భాషలో సాంకేతికత లభ్యతను పెంచడంపై వారు చర్చించారు.

తప్పుడు సమాచారంపై పోరులో, అవసరమైన ముందు జాగ్రత్తల సమాచారాన్ని అందించడంలో గూగుల్ పోషించిన క్రియాశీల పాత్రను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఇండియాలో 10 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి నిధిని ప్రారంభించాలనే గూగుల్ ప్రణాళిక గురించి పిచాయ్ ప్రధాన మంత్రికి వివరించారు. అత్యంత స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థలలో ఇండియా ఒకటి అని ప్రధాన మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### యాప్ కనుక్కునే సవాలుకు గొప్ప అవకాశం

వ్యాపారం కేటగిరిలో 1142

ఆరోగ్యం& వెల్నెస్ కింద 901

ఇ-లెర్నింగ్ కింద 1062

సోషల్ నెట్వర్కింగ్ కింద 1155

ఆటల విభాగంలో 326

కార్యాలయం&ఇంటి నుండి పని పేరిట 662

వార్తల విభాగంలో 237


వినోద విభాగంలో 320

ఇతర కేటగిరీలలో 1135

**మొత్తం ప్రవేశాలు: 6940**

### 'ఎఐ' పాఠ్యప్రణాళిక ప్రవేశపెట్టడంలో ఐబిఎం పాత్రను కొనియాడిన పిఎం

ఈ ఏడాది ప్రారంభంలో ఐబిఎం గ్లోబల్ హెడ్ అయినందుకు సీఈవో అరవింద్ కృష్ణను అభినందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, భారత దేశంలోని 200 పాఠశాలల్లోకృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పాఠ్యప్రణాళికను ప్రవేశపెట్టడంలో సి.బి.ఎస్.ఇ.తో కలిసి ఐబిఎం పోషించిన పాత్రను ప్రశంసించారు. దేశంలో సాంకేతిక సమాలోచనలను మరింత పెంచేందుకు, ప్రాథమిక దశలోనే విద్యార్థులకు ఎఐ, మెషిన్ లెర్నింగ్ వంటి అంశాలను పరిచయం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ప్రధాన మంత్రి చెప్పారు. సాంకేతికత పరిజ్ఞానం, డేటా గురించి బోధన బీజగణితం వంటి ప్రాథమిక నైపుణ్యాల కేటగిరిలోనే ఉండాలని ఐబిఎం సీఈవో చెప్పారు.ఇండియాలో ఐబిఎం భారీ పెట్టుబడి ప్రణాళికల గురించి కూడా ఆ సంస్థ సిఇఒ ప్రధాన మంత్రికి వివరించారు. ■



మార్గదర్శకమైన కృషి. ఇండియాను డిజిటల్ కార్యక్రమాల్లో ముందున్న ప్రధాన దేశాల సరసన చేర్చింది. దేశ సార్వభౌమత్వం, భద్రతకు ముప్పుగా కనిపించిన 59 మొబైల్ అప్లికేషన్లను నిషేధించిన తర్వాత, ఇప్పుడు ప్రభుత్వం ఈ రంగంలో స్వావలంభన సాధించే దిశగా ఓ అడుగు ముందుకు వేసింది. 2020 జూలై 4న ప్రధానమంత్రి 'స్వయం సమృద్ధ భారత్ యాప్ ఇన్నొవేషన్ ఛాలెంజ్'ను ప్రధాన మంత్రి ప్రారంభించడంతో, ఈ చర్యలు భారత స్వావలంభనతో ముడిపడి ఉన్నాయి. ఈ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ 'అటల్ ఇన్నొవేషన్ మిషన్'తో కలిసి 'ఆత్మనిర్భర్ భారత్ యాప్ ఇన్నొవేషన్ ఛాలెంజ్'తో ముందుకు వచ్చింది. ఈ వేదిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవచించిన 'ప్రపంచం కోసం ఇండియాలో తయారీ' అనే

# భారతీయ యాప్ లు వాడే వారి సంఖ్య పెరిగింది


- ప్రభుత్వం 59 అప్లికేషన్లను నిషేధించిన ఫలితంగా.. చింగారి, రోపోసో, బోలో ఇండియా మరియు మిత్రోం వంటి భారతీయ యాప్ లు వెల్లువలా డౌన్ లోడ్ అయ్యాయి.
- మిత్రోం యాప్ ప్రారంభించిన రెండు నెలలకే విశేష ఆదరణ పొందింది. రోజువారీ ట్రాఫిక్ 11 రెట్లు పెరిగిందని, కోటి 70 లక్షల మంది వినియోగదారులు డౌన్ లోడ్ చేసుకున్నారని ఆ సంస్థ తెలిపింది.
- మరో భారతీయ యాప్ రోపోసో... గూగుల్ ప్లే స్టోర్ వేదికపై టాప్ ఫ్రీ యాప్ గా పురోగమించింది. కంపెనీ నుంచి అందిన సమాచారం ప్రకారం ఈ యాప్ వినియోగదారులు 6.5 కోట్లు.
- టిక్ టాక్, అదే తరహా అప్లికేషన్లు మరికొన్నిటిని నిషేధించిన కొద్ది రోజులకే చిన్న వీడియోల వేదిక 'చింగారి' అసాధారణ విజయాన్ని సాధించింది. ఇటీవల చింగారి కోటి మంది వినియోగదారుల చేత డౌన్ లోడ్ చేయబడింది.
- షేర్ చాట్ కూడా డౌన్ లోడ్లలో భారీ పెరుగుదలను చూసింది. ఈ యాప్ ను ప్రస్తుతం 10 కోట్ల మంది డౌన్ లోడ్ చేసి ఉన్నారు.
- 14.37 కోట్ల మంది వినియోగదారులతో అత్యధికంగా డౌన్ లోడ్ చేసుకున్న అప్లికేషన్ గా 'ఆరోగ్య సేతు' నిలిచింది.

**మీడియా కథనాల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం**

మంత్రానికి అనుగుణంగా ఉంటుంది.

కేంద్ర సమాచార మరియు ప్రసారాల శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రకారం... నిషేధించిన అప్లికేషన్ల కంటే మెరుగైన యాప్స్ తయారీ కోసం స్టార్టప్ లను ఈ వేదిక ప్రోత్సహిస్తుంది.

ఈ కృషి ఫలితాలను ఇస్తోంది. టిక్ టాక్, షేరిట్, యుసి బ్రౌజర్ వంటి యాప్ లపైన నిషేధం విధించాక భారతీయులు దేశీయంగా రూపొందిన యాప్ లను వినియోగించడం ప్రారంభించారు. రోపోసో, షేర్ చాట్ మరియు చింగారి వంటి భారతీయ అప్లికేషన్లడౌన్ లోడ్ల సంఖ్య అసాధారణంగా పెరగడం దీన్ని రుజువు చేస్తోంది.




కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక శాఖల మంత్రి రవి శంకర్ ప్రసాద్ ప్రకారం... 59 అప్లికేషన్లను నిషేధించిన తర్వాత ఇండియన్లు 200 యాప్ లను తయారు చేశారు. డేటా గోప్యతకు ప్రమాదం వాటిల్లడం వల్ల ఈ రంగంలో దేశం స్వావలంభన సాధించాల్సిన ఆవశ్యకతను గ్రహించారని రవి శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. డేటా భద్రత, 130 కోట్ల భారతీయుల గోప్యతను కాపాడటం వంటి అంశాలకు సంబంధించి తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి ఆందోళనలు దేశ సార్వభౌమత్యానికి, భద్రతకు కూడా ప్రమాదకరంగా పరిణమిస్తాయని గుర్తించినట్టు రవి శంకర్ ప్రసాద్ చెప్పారు.

గత కొన్ని సంవత్సరాల్లో ఇండియా సాంకేతిక పురోభివృద్ధిలో ప్రధాన ఆవిష్కర్తగా, డిజిటల్ ప్రపంచంలో ప్రాథమిక మార్కెట్ గా అవతరించింది. ఈ చర్య (59 అప్లికేషన్ల నిషేధం) దేశంలోని కోట్లాది మొబైల్, ఇంటర్నెట్ వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. ఇండియా సైబర్ స్పేస్ భద్రతకు భరోసా ఇవ్వడానికే ఈ నిర్ణయం. ■

# విస్తరణ యుగం ముగిసింది

## 'అభివృద్ధి శకం మొదలైంది'

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లఢక్ లోని నిమూ ప్రాంతాన్ని సందర్శించి, సాయుధ బలగాల సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. సరిహద్దులో పరిస్థితులను తెలుసుకున్నారు. ఇటీవలి ఘర్షణలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సైనికులను కూడా ప్రధాని కలుసుకున్నారు.**



భారతీయ సైనికులను కలుసుకుని వారితో మాట్లాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2020 జూలై 3వ తేదీన లఢక్ లోని నిమూ ప్రాంతానికి పయనమై వెళ్లారు. సింధూనది తీరంలో ఉన్న నీమూ ప్రాంతం చుట్టూ జన్స్ కార్ పర్వత శ్రేణులు ఆవరించి ఉంటాయి. భారతీయ సైన్యంలోని అగ్రశ్రేణి అధికారులతో సమావేశం జరిపిన ప్రధాని ఆ తర్వాత సైనిక సిబ్బందితో, వైమానిక దళ సిబ్బంది, ఇండో టిబెట్ సరిహద్దు పోలీస్ (ఐ.టి.బి.పి.) సిబ్బందితో కూడా ముచ్చటించారు. ఇటీవలి ఘర్షణలో గాయపడిన

**సరిహద్దు రహదారి:** 2008, 2014 సంవత్సరాల మధ్య కాలంలో నిర్మించినది 3,600 కిలో మీటర్లు. మోదీ ప్రభుత్వం వచ్చిన ఆరేళ్లలో నిర్మించినది 4,800 కిలో మీటర్లు.

**వంతెన నిర్మాణం:** గతంలో 7,200 మీటర్లు. మోదీ ప్రభుత్వ హయాంలో 14,000 మీటర్లు ఎక్కువగా వంతెన నిర్మాణం.

**సొరంగం:** గతంలో కేవలం ఒక సొరంగం.. మోదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆరేళ్లలో ఆరు పూర్తయ్యాయి. మరో 19 సొరంగాల నిర్మాణం కొనసాగుతోంది.

**అన్ మెటల్డ్ రోడ్డును మెటల్ రోడ్డుగా మార్చడం:** గతంలో ఏడాదికి 140 కిలోమీటర్లు. గత ఆరేళ్లలో మాత్రం సంవత్సరానికి 380 కిలోమీటర్ల రోడ్డు మెటల్ రోడ్డుగా మార్పిడి.

- ఇవి..కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు.

**నా మొదటి సెల్యూట్ భరతమాతకు..రెండవ సెల్యూట్ సాహసవంతులైన తల్లులకు**

## భారతీయ సైనికులు జాతికే గర్వకారణం: రాజనాథ్ సింగ్

జమ్ము, కాశ్మీర్ రాష్ట్రంలో కుప్వారా జిల్లాలో ఉన్న ఒక సైనిక స్థావరాన్ని రక్షణమంత్రి రాజనాథ్ సింగ్ సందర్శించారు. అక్కడికి తరలించిన సైనికులతో ముచ్చటించారు. 2020 జూలై 17న లధక్ లోని లుకుంగ్ ప్రాంతంలో సాయుధ బలగాలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..



- మన సైనికులు ధైర్యవంతులు మాత్రమే కాదు. మన దేశ కీర్తి ప్రతిష్టలకు, సంపదకు ప్రతిరూపాలు. అసలు దేశానికే గర్వకారణం. మన సైనిక సిబ్బంది ఎంతటి విశేషమైన సేవలందించినా అవి దేశానికంతటికీ గర్వకారణమే.
- సైనికుల ప్రాణాలు కోల్పోవడం బాధగా ఉంది. అయితే, అయితే కలుసుకోవడం ఆనందంగా ఉంది. వారిని త్యాగాలను స్మరించుకోవాలని ఉంది. హృదయం లోతులనుంచి వారికి నివాళులర్పించాలని ఉంది. వారి త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదు.
- జాతి గౌరవాన్ని కాపాడే యత్నంలో మీరు ప్రాణాలతో పాటుగా మీ సర్వస్వం త్యాగం చేస్తారు. అయితే,. మన భూభాగంలో ఒక అంగుళం కూడా ఎవరూ లాక్కుని పోలేరని నేను మీకు భరోసా ఇస్తున్నాను. ■

రక్షణమంత్రి పూర్తి ప్రసంగం కోసం క్యుఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

సైనికులను ప్రధాని ఆసుపత్రిలో కలుసుకున్నారు. భరతమాతకు ప్రధాని నివాళులర్పించారు. అసమాన ధైర్యసాహసాలతో దేశానికి సేవలందించిన సైనికుల తల్లులకు కూడా ఆయన నివాళులర్పించారు. సైనిక సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.

ఆయన ప్రసంగంలోని భాగాలు: మాతృభూమి గౌరవాన్ని రక్షించేందుకు మీరు ప్రదర్శించిన ధైర్యం, సాహసం, అంకిత భావం సాటిలేనివి. మీ స్ఫూర్తి ప్రపంచంలోకెల్లా అసమానమైనది. అత్యంత ఎత్తైన పర్వత ప్రాంతాల్లో, ఎంతో జటిలమైన పరిస్థితుల మధ్య మాతృభూమికి రక్షణ కవచంలా నిలిచి మీరు సేవలందిస్తున్నారు. ఈ విషయంలో మిమ్మల్ని ఎవరకూ అధిగమించలేదు.

- గల్వాన్ లోయలో అమరులైన సాహసవంతులైన సైనికులకు నేను మరోసారి నివాళులర్పిస్తున్నాను. దేశంలోని ప్రతిమూలలనా ఉన్న మన వీరులు ఎంతో ధైర్య సాహసాలను ప్రదర్శించారు.

- ఈ రోజున ప్రతి భారతీయుడూ మీ ముందు గౌరవంగా తలవంచుతున్నాడు. సాహసవంతులైన సైనికులకు సెల్యూట్ చేస్తున్నాడు. మీ ధైర్యసాహసాలు తమకు గర్వకారణంగా ప్రతి భారతీయుడూ భావిస్తున్నాడు.

- లేహ్-లధక్ నుంచి చతి కార్గిల్, సియాచిన్, రెజాంగ్ లా మంచు శిఖరాలనుంచి గాల్వాన్ లోయ చల్లని నీటి ప్రవాహాలవరకూ..ప్రతి శిఖరం, ప్రతి పర్వతం, ప్రతి మారుమూలా, ప్రతి గులకరాయీ భారతీయ సైనికుల ధైర్య సాహసాలకు సాక్ష్యాలుగా నిలిచాయి.

- గతించిన శతాబ్దాల్లో విస్తరణవాదం మానవాళికి తీవ్రాతి తీవ్రమైన హాని కలిగించింది. మానవాళిని నాశనం చేయాలని కూడా చూసింది. విస్తరణ వాదంతో కూడిన కోరిక, ప్రపంచ శాంతికి ఎప్పుడూ ముప్పుగానే పరిణమించింది. అయితే, ఇపుడు విస్తరణ వాద యుగం ముగిసింది. ఇది అభివృద్ధి శకం

- వేణుగానంతో అలరించిన కృష్ణ భగవానుడిని పూజించిన వారం. అలాగే సుదర్శన చక్రధారి అయిన కృష్ణుడిని కూడా ఆదర్శంగా భావించి ఆయన్ను అనుసరించింది మనమే.

- కుషోక్ బకులా రిన్ పోచే వంటి దేశభక్తులను లధక్ ప్రాంతం అందించింది. వేర్పాటువాదం లక్ష్యంగా పన్నిన ప్రతి పన్నాగాన్ని వమ్ము చేసింది రిన్ పోచే నాయకత్వంలోని దేశభక్తులైన ప్రజలే. రిన్ పోచె కృషి దేశానికి, భారతీయ సైన్యానికి స్ఫూర్తిదాయం. రిన్ పోచె సాహసమే స్ఫూర్తిగా లధక్ స్కౌట్ అనే ప్రత్యేకమైన పదాతిదళ రెజిమెంట్ ఏర్పాటైంది. ■

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగం కోసం క్యుఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

## బలమైన యుద్ధవీరులకు మీలా జన్మనిచ్చినవారెవరు?: ప్రధానమంత్రి

# జాతీయ విద్యావిధానం (ఎన్.ఇ.పి.)



**కేంద్ర ప్రభుత్వం ఆవిష్కరించిన జాతీయ విద్యా విధానం శాస్త్రీయ దృక్పథం మీద ఆధారపడటం వల్ల అది బోర్డు పరీక్షలంటే భయపడే పరిస్థితి నుంచి విద్యార్థులను కాపాడుతుంది. డిగ్రీ, పిజి చదువులు బహుళ విభాగాలలో ఉంటాయి. ఈ విధానం వలన జ్ఞానం, అభ్యసనం, సాంకేతిక పరిజ్ఞానం అందరికీ సమానంగా అందుబాటులోకి వచ్చి భారత్ ని స్వావలంబన దిశలో నడిపిస్తాయి.**

ఎంతోకాలంగా వేచిచూస్తున్న జాతీయ విద్యావిధానం (ఎన్.ఇ.పి.) మన దేశ విద్యారంగంలో గొప్ప మలుపు కాబోతోంది. విద్యావిధానంపై సుదీర్ఘకాలంగా చర్చలు సాగుతున్నప్పటికీ, 2020 జూన్ 29న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతలోని కేంద్ర మంత్రివర్గం జాతీయ విద్యావిధానాన్ని ఆమోదించింది. భారతదేశాన్ని స్వావలంబనతో తీర్చిదిద్దేందుకు పాఠశాల విద్యలో, ఉన్నత విద్యలో పరివర్తనపూర్వకమైన భారీ స్థాయి సంస్కరణలు తీసుకువచ్చేందుకు నూతన విద్యావిధానం దారులు వేయగలదు.

1986వ సంవత్సరపు జాతీయ విద్యావిధానం స్థానంలో 36సంవత్సరాల తర్వాత కొత్త విద్యా విధానం వచ్చింది. సమానత్వం, నాణ్యత, అందుబాటులో ఉండటం అన్న ప్రాథమిక సూత్రాలే మూల స్తంబాలుగా నూతన విధానాన్ని రూపొందించారు.

2030నాటికల్లా సుస్థిర అభివృద్ధి సాధించాలన్న అజెండాకు అనుగుణంగా విద్యావిధానం తయారైంది. భారతదేశాన్ని చైతన్యవంతమైన విజ్ఞాన సమాజంగా, ప్రపంచ స్థాయి విజ్ఞాన అగ్రరాజ్యంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా జాతీయ విద్యా విధానానికి రూపకల్పన చేశారు. పాఠశాల విద్యతోపాటు, కళాశాల విద్యను కూడా మరింత సంపూర్ణంగా తయారు చేయడం, బహుళ అధ్యయన అంశాలకు

# చైతన్యవంతమైన సమాజం కోసం



## విద్యావిధానం- పరిణామాలు

**1948-49**
విశ్వవిద్యాలయ విద్యా కమిషన్

**1952-53**
మాధ్యమిక విద్యాకమిషన్

**1964-66**
డాక్టర్ డి.ఎస్. కొఠారి అధ్యక్షతన విద్యా కమిషన్

**1968**
విద్యపై జాతీయ విధానం

**1976**
42వ రాజ్యాంగ సవరణ, ఉమ్మడి జాబితాలో విద్య

**1986**
జాతీయ విద్యా విధానం (ఎన్.పి.ఇ.)

**1992**
ఎన్.పి.ఇ. 1986 సవరణ (1992 కార్యాచరణ కార్యక్రమంలో)

**2016**
టి.ఎస్.ఆర్. సుబ్రమణియం కమిటీ నివేదిక

**2019**
డాక్టర్ కస్తూరి రంగన్ కమిటీ నివేదిక

**2020**
జాతీయ విద్యావిధానం ప్రకటన

## ప్రధానమంత్రి నిర్విరామ కృషి ఫలితమే జాతీయ విద్యావిధానం (ఎన్.ఇ.పి.)

ఒక వైపు దేశమంతా కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొంటున్న తరుణంలో,.. జాతీయ విద్యా విధానానికి వాస్తవరూపంతెచ్చేపనిలోకూడాప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిమగ్నమయ్యారు. విద్యావిధానంపై చర్చించేందుకు, విద్యావిధానంపై, విద్యారంగానికి అవసరమైన సంస్కరణలపై 2020 మే నెల 1న సమావేశం నిర్వహించారు. ఆన్ లైన్ తరగతులు వంటివి నిర్వహించడం ద్వారా విద్యారంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సంకల్పించారు. ఇదే అంశం జాతీయ విద్యావిధానంలో కనిపిస్తోంది. భారతీయ విద్యా వ్యవస్థను ప్రపంచ ప్రమాణాలకు సమానంగా తీర్చిదిద్దడానికి వీలుగా ఉన్నత విద్యారంగాన్ని సంస్కరించడం విద్యావిధానంలో ఒక విశేషం.

ప్రాధాన్యం ఇస్తూ 21వ శతాబ్దపు అవసరాలకు తగినట్టుగా విద్యను తీర్చిదిద్దడం, ప్రతి విద్యార్థిలోనూ విభిన్నమైన సామర్థ్యాలను పెంపొందించడం లక్ష్యంగా జాతీయ విద్యావిధానం తయారైంది.

'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని గౌరవిస్తూ, సంస్కృతంతో సహా భారతీయ భాషలకు ప్రోత్సాహం అందించే వ్యవస్థలను 2020వ సంవత్సరపు జాతీయ విద్యావిధానంలో పొందుపరిచినట్టు ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ ద్వారా వ్యాఖ్యానించారు. మాధ్యమిక స్థాయిలో ఎన్నో విదేశీ భాషల బోధనకు ఏర్పాట్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

పాఠశాల విద్యలో పాఠ్యాంశాలు, విద్యా బోధన, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా విద్యావిధానం రూపొందింది. ఇందుకు 21వ శతాబ్దానికి అవసరమైన కీలకమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయాలని విద్యావిధానం సంకల్పించింది. పాఠ్యాంశాల భారాన్ని తగ్గించి, అవసరాలకు తగిన అభ్యసనం, విమర్శనాత్మక ఆలోచన, అనుభవ ప్రాధాన్యంతో విద్యాభ్యాసం ఈ విధానంలో కీలకాంశాలు.

నూతన విద్యా విధానంలో విద్యార్థులకు వెసులుబాటు పెరగడంతోపాటుగా, వారికి ఇష్టమైన పాఠ్యాంశాలు వారే ఎంపికచేసుకునే స్వేచ్ఛను కల్పిస్తారు. ఆర్ట్స్, సైన్స్ మధ్య, పాఠ్యాంశాలు, పాఠ్యేతరమైన అంశాల మధ్య, వొకేషనల్, సాధారణ విద్యాపరమైన అంశాలమధ్య తారతమ్యాలతో కఠినమైన నిబంధనలను ఇకపై అమలు చేయరు.

కస్తూరీ రంగన్ కమిటీ సభ్యుల్లో ఒకరైన ఆర్.ఎస్. కురీల్ న్యూ ఇండియా సమాచారంతో మాట్లాడుతూ,.."ఇది చాలా ఉత్తమ విధానం. లక్ష్యాల ప్రాతిపదికగా దేశం అభివృద్ధి సాధించడానికి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, స్వభావాన్ని పెంపొందించడానికి, నైపుణ్యం, ఔత్సాహిక కార్యకలాపాలను ప్రోత్సాహానికి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని పెంపొందించడానికి ఇది దోహదపడుతుంది.." అని అన్నారు.

### పాఠశాల విద్య

- అన్ని స్థాయిల్లో పాఠశాల విద్యను అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం అత్యంత ఆవశ్యకమని 2020వ సంవత్సరపు జాతీయ విద్యావిధానం చెబుతోంది.
- అర్థంతరంగా మధ్యలో బడిమానేసిన దాదాపు 2 కోట్ల మందిని తిరిగి ప్రధాన విద్యాభ్యాస స్రవంతిలోకి తేవడం విద్యావిధానం

# 'సమాజంలోని సమస్యల పరిష్కారానికి పాటు పడాలి'

**స్మార్ట్ ఇండియా హాకథాన్ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం గురించి ప్రస్తావించారు. నవకల్పన, పరిశోధన, డిజైన్, అభివృద్ధి, వ్యాపార వ్యవస్థాపకత వంటి లక్ష్యాల సాధనే ఈ విధానం లక్ష్యమన్నారు.**




- గత కొన్ని శతాబ్దాల కాలంలో మనం అనేక మంది శాస్త్రవేత్తలను, మెరుగైన సాంకేతిక నిపుణులను, టెక్నాలజీ రంగపు ఔత్సాహికులను అందించడం మనకు ఎంతో గర్వకారణం.
- అయితే, ఇది 21వ శతాబ్దం. గతంలోలాగానే భారత్ ప్రభావ వంతమైన పాత్రను పోషించాలంటే మారుతున్న ప్రపంచానికి దీటుగా తీరు మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని సృజనాత్మకత, పరిశోధన, రూపకల్పన, అభివృద్ధి, ఔత్సాహిక స్వభావం వంటివి పెపొందించడానికి అవసరమైన వ్యవస్థలను తయారు చేసుకుంటున్నాం.
- యువత ఆలోచనా విధానం, వారి అవసరాలు, ఆశలు, మనోభావాలను దృష్టిలో పెట్టుకుని నూతన విద్యా విధానాన్ని రూపొందించారు. ఇది కేవలం విధాన పత్రం మాత్రమే కాదు. 130కోట్ల మంది భారతీయుల ఆశల ప్రతిబింబం.
- భారతీయ విద్యా విధాన వ్యవస్థలో వ్యవస్థీకృతమైన సంస్కరణలు తీసుకువచ్చే ప్రయత్నంలో భాగమే నూతన విద్యా విధానం.
- 21వ శతాబ్దం విజ్ఞాన యుగం. నేర్చుకోవడం, పరిశోధన, సృజనాత్మకత వంటి అంశాలపై మరింత దృష్టిని కేంద్రీకరించాల్సిన సమయం ఇది. 2020వ సంవత్సరపు భారత జాతీయ విద్యావిధానం ఖచ్చితంగా అదేపని చేస్తుంది.
- పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో అనుభవాన్ని ఫలవంతంగా, విశాలదృక్పథంతో అందించడం, మీ సహజసిద్ధమైన ఇష్టాఇష్టాలకు, అభిరుచులకు తగినట్టుగా మిమ్మల్ని తీర్చిదిద్దడం విద్యావిధాన లక్ష్యం.
- భారతదేశపు జాతీయ విద్యా విధానం ఇదే స్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. పాఠశాల విద్య తర్వాత ఏమాత్రం చెల్లుబాటుకాని బరువైన పుస్తకాలసంచీ వ్యవస్థనుంచి జీవితానికి ఉపయోగకరమైన, అత్యంత ఆవశ్యకమైన విద్యాభ్యాసానికి మరలుతున్నాం. కేవలం పాఠాలు కంఠతా పట్టే వ్యవస్థనుంచి విమర్శనాత్మక ఆలోచనా విధానానికి మారుతున్నాం.
- విద్యావిధానంలో బాగా ఉత్తేజకరమైన అంశం ఏమిటంటే వివిధ పాఠ్యాంశాలను పోల్చి చదువుకునేందుకు, అలా పాఠ్యాంశాలను ఎంపికచేసుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వడం. ఈ భావనకు క్రమంగా ఆదరణ పెరుగుతూ వస్తోంది. ఒకే పరిమాణంలో సబ్జెక్టులు అందరి అవసరాలకు సరిపోవు. నీ అభిరుచులేవో నిర్వచించడానికి ఏదో ఒక పాఠ్యాంశం కూడా సరిపోదు.

- విద్యార్థి నుంచి సమాజం ఏమి కోరుకుంటోందో అన్న దానికి కాకుండా, విద్యార్థి ఏమి నేర్చుకోవాలనుకుంటున్నాడో అన్నదానిపైనే దృష్టిని కేంద్రీకరించడానికి విద్యావిధానం దోహదపడుతుంది. మీకు ఆసక్తి ఉన్న అనేక రంగాలను ఎంపిక చేసుకోవడానికి వీలు కలిగించే ఇంటర్ డిసిప్లినరీ అధ్యయనం వల్ల మీకు మీపై నియంత్రణ ఉంటుంది.
- విద్య అందరికీ అందుబాటులో ఉండేలా జాతీయ విద్యా విధానం దోహదపడుతుంది. ప్రాథమిక విద్యనుంచి ఉన్నత విద్య వరకూ విద్యార్థుల నమోదుకు సంబంధించిన స్థూల నమోదు నిష్పత్తి, 2035నాటికి 50శాతానికి పెంచాలన్నదే లక్ష్యం.
- "విద్య అనేది అందరికీ సునాయాసంగా అందుబాటులో ఉండాలి." అని భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప విద్యా వేత్త అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ చెబుతూ ఉండేవారు. ఈ జాతీయ విద్యా విధానం ఆయన భావాలకు, ఆలోచనలకు అంకితమైంది.
- ఉద్యోగార్థులను సృష్టించడానికంటే, ఉద్యోగాల సృష్టికర్తలను తయారు చేయడానికే ఈ విద్యా విధానం దృష్టిని కేంద్రీకరిస్తోంది. అంటే,.మన ఆలోచనా విధానాన్ని సంస్కరించేందుకు ఇదో ప్రయత్నం.
- భారతీయ భాషల వికాసానికి, అవి మరింతగా అభివృద్ధి చెందేందుకు ఉపకరించేలా జాతీయ విద్యా విధానంలో ఇపుడు మార్పులు జరిగాయి. భారతీయ విజ్ఞాన సంప్రదాయం వ్యాప్తి చెందడానికి ఈ భాషలు దోహదపడతాయి. ఇవే దేశ సమైక్యతను కూడా బలోపేతం చేస్తాయి.
- సుసంపన్నమైన భారతీయ భాషలు ఇకపై ప్రపంచానికి అంతటికీ పరిచయమవుతాయి. విద్యార్థులు ప్రారంభదశలో తమ సొంత భాషలో విద్యను పొందడానికి వీలుంటుంది. విద్యావిధానం అతిగొప్ప ప్రయోజనం ఇదే.
- స్థూల స్వదేశీ ఉత్పత్తి (జి.డి.పి.) ప్రాతిపదికగా పది అగ్రశ్రేణి దేశాలను మనం పరిశీలించినపుడు ఆయా దేశాల్లో విద్యాబోధన మాతృభాషలోనో, స్థానిక భాషలోనో జరుగుతోంది.ఈ దేశాల్లో యువత తమ అవగాహనను, ఆలోచనలను తమ సొంతభాషల్లోనే అభివృద్ధి చేసకుంటున్నారు. అయితే, విదేశాలతో సంప్రదింపులకు మాత్రం ఇతర భాషలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.
- ఒకవైపు,..జానపద కళలు, ప్రాచీన కళలు, విజ్ఞానం వంటి వాటికి విద్యావిధానంలో సహజసిద్ధమైన స్థానం ఇచ్చేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. మరో వైపు,.. ప్రపంచ అగ్రశ్రేణి సంస్థలు తమ అనుబంధ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేసుకునేందుకు ఆహ్వానం పలుకుతున్నారు.


ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం క్యు.ఆర్. కోడ్ ను స్కాన్ చేయండి.

ధ్యేయం.

- 10+2 పాఠశాల విద్యా వ్యవస్థ స్థానంలో 5+3+3+4 వ్యవస్థను తీసుకు వస్తారు. 3-8, 8-11, 11-14, 14-18 సంవత్సరాల విద్యార్థులు కొత్త వ్యవస్థ పరిధిలోకి వస్తారు.
- ఇప్పటివరకూ విద్యా బోధన పరిధిలోకి తీసుకురాకుండా ఉండిపోయిన 3-6 సంవత్సరాల బాలలు ఇకపై పాఠశాల విద్యా ప్రణాళిక కిందికి వస్తారు. పిల్లల మానసిక వికాసానికి ఈ వయస్సు కీలకమైన దశగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు.
- బాల్యదశలోని వారిని ఇదివరకంటే ముందుగానే విద్యా ప్రణాళిక పరిధిలోకి తీసుకువస్తున్నందున జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా మండలి (ఎన్.సి.ఇ.ఆర్.టి.) కొత్త వ్యవస్థను రూపొందిస్తుంది. జాతీయ పాఠ్యాంశాల, విద్యాబోధన అంశాల వ్యస్థను ఇందుకోసం రూపకల్పన చేస్తారు.
- ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రాలకు సంబంధించి జాతీయ స్థాయి కార్యక్రమాన్ని రూపొందిస్తారు. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ దీన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ మంత్రిత్వ శాఖను ఇకపై విద్యాశాఖగానే వ్యవహరిస్తారు.
- 2025వ సంవత్సరం నాటికి అన్ని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులందరూ 3వ గ్రేడ్ లో సార్వత్రిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్ర సామర్థ్యం సాధించడానికి ఒక అమలు ప్రణాళికను రాష్ట్రాలు తయారు చేస్తాయి
- వొకేషనల్ విద్య కూడా ఇకపై పాఠశాలల్లో 6వ తరగతినుంచి మొదలవుతుంది. ఇందులో ఇంటర్న్ షిప్పుల రూపంలో శిక్షణ ఉంటుంది. పాఠశాల విద్యపై సమగ్రమైన జాతీయ పాఠ్యాంశాల వ్యవస్థను (ఎన్.సి.ఎఫ్.ఎస్.సి-2020-21ను) ఎన్.సి.ఇ.ఆర్.టి. రూపొందిస్తుంది.
- మాతృభాష/స్థానిక భాష/ప్రాంతీయ భాష ఇకపై ఐదవ తరగతివరకూ బోధనా భాషగా ఉంటాయి. అయితే, 8వ తరగతి, ఆ పై తరగతులకు కూడా ఈ పద్ధతిని అమలుచేయడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు.
- పాఠశాల స్థాయినుంచి ఉన్నత స్థాయి విద్యవరకూ సంస్కృత భాష ఒక ఐచ్ఛిక పాఠ్యాంశంగా విద్యార్థులకు అందుబాటులో ఉంటుంది. మూడు భాషల సూత్రంలో దీన్ని చేర్చుతారు. భారత దేశంలోని ఇతర ప్రాచీన భాషలను, సాహిత్యాలను ఐచ్ఛిక అంశాలుగా అందుబాటులో ఉంటాయి. అయితే,..ఏ భాషనూ ఏ విద్యార్థిపైనా బలవంతంగా రుద్దే ప్రసక్తి ఉండదు.4• విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్థిరీకరించే వ్యవస్థగా ఒక కొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. ఇందులో భాగంగా జాతీయ అంచనాల కేంద్రం, పెర్ఫార్మెన్స్ అంచనా, సమీక్ష, విద్యార్థుల పూర్తి స్థాయి అభివృద్ధి కోసం విశ్లేషణ వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు.
- సామాజికంగా, ఆర్థికంగా అవకాశాలకు నోచుకోని గ్రూపులకు చెందిన విద్యార్థులకు పాఠశాల విద్యలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు. లైంగిక, సామాజిక సాంస్కృతిక గుర్తింపు, వైకల్యం


## పాఠశాలలు

పాఠశాలల సంఖ్య
**1550006**




## ఉపాధ్యాయులు


ఉపాధ్యాయుల సంఖ్య
**9416895**




## విద్యార్థులు

విద్యార్థుల సంఖ్య
**247853688**

విశ్వవిద్యాలయాలు
69.46 లక్షలు
కళాశాలలు
2.60 కోట్లు
స్టాండ్ అలోన్ సంస్థలు
20.23 లక్షలు




# ఉన్నత విద్య

- వొకేషనల్ విద్యతో సహా ఉన్నత విద్యలో విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తిని పెంచడం లక్ష్యం. 2018లో 26,3శాతం ఉన్న ఈ నిష్పత్తిని 2035సంవత్సరానికల్లా 50శాతానికి పెంచడం.
- ఉన్నత విద్యా సంస్థల్లో కొత్తగా 3.5కోట్ల సీట్లను చేర్చడం.
- అండర్ గ్రాడ్యుయేట్ విద్యకు 3 లేక నాలుగేళ్ల వ్యవధి. ఇదే వ్యవధిలోనే మల్టిపుల్ ఎగ్జిట్ ఆప్షన్లు, తగిన సర్టిఫికేషన్ విధానానికి వెసులుబాటు. ఉదాహరణకు..ఏడాది తర్వాత సర్టిఫికెట్, రెండేళ్ల తర్వాత అడ్వాన్స్.డ్ డిప్లమా, మూడేళ్ల తర్వాత డిగ్రీ, నాలుగేళ్ల తర్వాత బ్యాచిలర్స్ డిగ్రీ వారికి రీసెర్చ్ సర్టిఫికెట్.
- ప్రతిష్టాత్మకమైన ఐ.ఐ.టి.లకు, ఐ.ఐ.ఎం.లకు సమానస్థాయిలో విభిన్న పాఠ్యాంశాల విద్య పరిశోధనా విశ్వవిద్యాలయాల (ఎం.ఇ.ఆర్.యు.లు) ఏర్పాటు. ప్రపంచ ప్రమాణాలతో విభిన్న బహుళ పాఠ్యాంశాల్లో విద్యాబోధన చేసే ఆదర్శ సంస్థలుగా వీటిని ఏర్పాటు చేయడం.
- వివిధ ఉన్నతస్థాయి విద్యాసంస్థల ద్వారా సాధించిన విశేషాంశాలను డిజిటల్ రూపంలో నిల్వచేసేందుకు విద్యాపరమైన క్రెడిట్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడం. విద్యార్థి ఫైనల్ డిగ్రీ సాధించినపుడు ఈ



క్రెడిట్లను బదిలీ చేయడం.
- బలమైన పరిశోధనా సంస్కృతిని పెంపొందించి, ఉన్నత విద్యావ్యవస్థలో పరిశోధనా సామర్థ్యాలను నిర్మింపజేయడానికి జాతీయ పరిశోధనా ఫౌండేషన్ ఏర్పాటవుతుంది.
- ఉన్నత విద్యపై పర్యవేక్షణ జరిపే ఒకే సంస్థగా భారతీయ ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం. వైద్య విద్య, న్యాయవిద్యను మినహాయిస్తూ ఈ కమిషన్ ఏర్పాటు.
- విశ్వవిద్యాలయంపై నిర్వచనం పరిధిలోకి కొన్ని విభిన్న సంస్థలకు అవకాశం ఇవ్వడం. పరిశోధనకు ప్రాధాన్యం ఇచ్చే విశ్వవిద్యాలయాలనుంచి స్వతంత్ర ప్రతిపత్తిగల డిగ్రీ జారీ చేసే కళాశాలలను ఇందులో చేర్చడం.
- 2030 నాటికల్లా విద్యాబోధనకు కనీస అర్హత నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఇ.డి. డిగ్రీ అవుతుంది.
- విద్యపై పర్యవేక్షణకు జాతీయ పర్యవేక్షణా మిషన్ ఏర్పాటు. భారతీయ భాషల్లో విద్యాబోధన సామర్థ్యం కలిగిన వారితో సహా, ప్రతిభావిశేషాలు కలిగిన సీనియర్, రిటైర్డ్ ఉపాధ్యాయులతో ఈ జాతీయ మిషన్ ను రూపొందిస్తారు.

# జాతీయ విద్యావిధానం గురించి ఒక మాట

ఇదివరకెన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో దాదాపు రెండు లక్షలకుపైగా సూచనలు, సలహాలతో జాతీయ విద్యావిధానం (ఎన్.ఇ.పి.) రూపుదిద్దుకుంది. రెండున్న లక్షల గ్రామపంచాయతీలు, 6,600 సమితులు, ఆరువేల పట్టణ స్థానిక సమితులు, 676 జిల్లాలనుంచి ఈ సూచనలను స్వీకరించారు. విద్యా విధానం రూపకల్పన ప్రక్రియలో అన్నివర్గాలకూ భాగస్వామ్యం కల్పించే పద్ధతిలో సంప్రదింపుల ప్రక్రియకు 2015 జనవరి నెలలో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎం.హెచ్.ఆర్.డి.) శ్రీకారం చుట్టింది. 'కొత్త విద్యా విధానం పరిణామాలపై కమిటీ' 2016లో తన నివేదిక సమర్పించింది. మాజీ కేబినెట కార్యదర్శి అయిన దివంగత టి.ఎస్.ఆర్. సుబ్రమణియన్ అధ్యక్షతలో ఈ కమిటీ ఏర్పాటైంది. కమిటీ అందించిన నివేదిక ఆధారంగా, '2016వ సంవత్సరపు విద్యా విధాన ముసాయిదా కోసం కొన్ని అంశాలను' మంత్రిత్వ శాఖ తయారు చేసింది. ఆతర్వాత,. 'జాతీయ విద్యా విధానపు ముసాయిదాకోసం కమిటీ'ని ఏర్పాటు చేశారు. ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కె. కస్తూరి రంగన్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ జాతీయ 2019 మే నెల 31న విద్యా విధానం ముసాయిదాను మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రికి సమర్పించింది. 2019 సంవత్సరపు జాతీయవిద్యా విధానపు ముసాయిదాను మంత్రిత్వ శాఖ వెబ్ సైట్లో, 'MyGov Innovate' పోర్టల్లో పొందుపరిచారు. ప్రజలతో సహా, భాగస్వామ్య వర్గాలవారినుంచి అభిప్రాయాలు, సూచనలు, వ్యాఖ్యలను స్వీకరించేందుకు ముసాయిదాను పొందుపరిచారు.



### పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహారం(బ్రేక్ ఫాస్ట్)

ప్రభుత్వ-ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి తోడుగా అల్పాహారం అందించాలని జాతీయ విద్యావిధానం ప్రతిపాదించింది. "పోషకాలతో కూడిన అల్పాహారం ఇవ్వడం విద్యాభ్యాసానికి చాలా ప్రయోజనకరం" అని ఆర్.ఎస్. కురీల్ చెప్పారు. అల్పాహారంలో భాగంగా విద్యార్థులకు గుడ్లు, డ్రైఫ్రూట్స్, అరటిపండు వంటివి, లేదా పిల్లల పౌష్టికాహార అవసరాలను తీర్చి, వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించగలగే ఇతర ఆహారం ఏదైనా ఇవ్వవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు..

వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. సరైన అవకాశాలకు నోచుకోని ప్రాంతాలకు, సామాజిక వర్గాల ప్రయోజనాలకోసం జెండర్ ఇన్ క్లూజన్ ఫండ్ తో పాటుగా ప్రత్యేక విద్యా మండలులను ఏర్పాటు చేస్తారు.

## ఆన్ లైన్ విద్య

- ఆన్ లైన్ ద్వారా కోర్సులు, డిజిటల్ వ్యవస్థలు, పరిశోధనకు నిధులు, విద్యార్థులకు మెరుగైన సేవలు, భారీ ఎత్తున జరిగే ఓపెన్ ఆన్ లైన్ కోర్సులకు క్రెడిట్ ప్రాతిపదికగా గుర్తింపు ఇవ్వడం తదితర చర్యలు తీసుకుంటారు. తరగతిలో ఉన్నత నాణ్యతా విద్యాబోధనకు ఇచ్చే ప్రాధాన్యత, దూరవిద్యకు కూడా లభించేలా చర్యలు తీసుకుంటారు.

## విద్యలో సాంకేతిక పరిజ్ఞానం

- విద్యాభ్యాసం, అంచనా, ప్రణాళిక, పరిపాలనా సామర్థ్యాలను పెంపొందించుకునే విషయంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై ఆలోచనలను ఇచ్చిపుచ్చుకునేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. ఇందుకోసం జాతీయ విద్యా, సాంకేతిక పరిజ్ఞాన వేదికను ఏర్పాటు చేస్తారు.

*ప్రధానమంత్రి ట్వీట్: ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పుల) సదుపాయాన్ని విస్తృతం చేయడం, సార్వత్రి విద్య, దూర విద్య, ఆన్ లైన్ విద్య వంటి వాటికి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగించడం వంటి అంశాలపై జాతీయ విద్యావిధానంలో గట్టి శ్రద్ధ చూపారు. విద్యారంగానికి ఇవే చాలా ముఖ్యమైన, కీలకమైన సంస్కరణలు.*

## భారతీయ భాషలకు ప్రోత్సాహం


- భారతీయ అనువాద, వ్యాఖ్యాన సంస్థ (ఐ.ఐ.టి.ఐ.), పాలీ, పర్షియన్, ప్రాకృత భాషలకోసం జాతీయ సంస్థ లేదా సంస్థలు, ఉన్నత విద్యా సంస్థలన్నింటిలో సంస్కృతం, ఇతర భాషా విభాగాలను బలోపేతం చేయడం, మాతృభాష లేదా, స్థానిక భాషను బోధనా మాధ్యమంగా మరిన్ని ఉన్నత విద్యా సంస్థల్లో అమలు చేయడం నూతన విద్యావిధానం లక్ష్యం.

## వృత్తి విద్య

- వృత్తి విద్యాంశాలన్నీ ఉన్నత విద్యా వ్యవస్థలో అంతర్గత భాగంగా ఉంటాయి. ప్రత్యేక సాంకేతిక విశ్వవిద్యాలయాలు, ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయాలు, న్యాయ, వ్యవసాయ విశ్వవిద్యాలయాల తదితర విశ్వవిద్యాలయాలు ఇకపై బహుళ పాఠ్యాంశాల అధ్యయన సంస్థలుగా రూపొందుతాయి. ఇదే లక్ష్యంతో అవి పనిచేస్తాయి.

## విద్యకు ఆర్థిక సహాయం

- విద్యారంగంలో ప్రభుత్వ పెట్టుబడులను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల కలసికట్టుగా పనిచేస్తాయి. స్థూల జాతీయ ఉత్పాదనలో 6శాతానికి సాధ్యమైనంత ఈ పెట్టుబడులు చేరేలా చర్యలు తీసుకుంటారు. ■



# కలిసికట్టుగా మనం విజయం సాధిద్దాం

**కోవిడ్-19పై పోరాటంలో ఇతర దేశాలతో పోల్చితే భారత్ ఇప్పటివరకు మెరుగ్గా ఉంది. అప్రమత్తత విషయంలో ఏ మాత్రం రాజీ పడినా ఇంతవరకు సాధించిన లాభాలన్నీ దెబ్బ తింటాయి.**

కరోనా వైరస్ ప్రపంచాన్ని క్రూరంగా తాకింది. ప్రభుత్వం సరైన సమయంలో తీసుకున్నచర్య మహమ్మారి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టడానికి ఎంతో సహాయకారి అయింది. 2020 జూలై 6వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం జనసాంద్రత అధికంగా ఉన్నప్పటికీ ప్రతీ మిలియన్ జనాభాలో అతి తక్కువ కేసులున్న దేశాల్లో భారత్ ఒకటి.

"2020 జూలై 27న మూడు కోవిడ్-19 పరీక్షా కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ మన దేశంలో కరోనా మరణాలు ప్రపంచంలోని పెద్ద దేశాలతో పోల్చితే చాలా తక్కువగా ఉన్నాయి. అదే సమయంలో కరోనా బారిన పడి కోలుకుంటున్న వారు (రికవరీ రేటు) కూడా ఇతర దేశాలతో పోల్చితే చాలా అధికంగా ఉంది, రోజు రోజుకీ మెరుగుపడుతోంది" అన్నారు. ■

## కరోనాపై భారత్ పోరాటం

2020 ఆగస్టు 05 నాటి సమాచారం ఆధారంగా




**మొత్తం లాబ్ లు**

**1366**

| 920 ప్రభుత్వం | 426 ప్రైవేటు |
|---|---|

**మొత్తం టెస్ట్ లు**

**1.88 కోట్లు**


సగటు రోజువారీ టెస్టింగ్ 4 నుంచి 5 లక్షలు

| 528242 | 1020582 |
|---|---|
| మొత్తం యాక్టివ్ కేసులు | మొత్తం రికవరీ |

50 లక్షల జనాభాకు కేసులు _505.37

రికవరీ రేటు - 63%

10 లక్షల జనాభాలో మరణాల సంఖ్య - 14.27



**10** కోలుకున్న 10 లక్షల మంది రోగులు

4 లక్షల యాక్టివ్ రోగులు

**67.19** రికవరీ రేటు, లాక్ డౌన్ 1 సమయంలో 11%

**88.86%** కేంద్రం జోక్యం తర్వాత ఢిల్లీలో రికవరీ రేటు, దేశంలోనే అత్యధికం

**2.09%** భారతదేశంలో మరణాల రేటు; ప్రపంచ సగటు 4%

- *ప్రతీ మిలియన్ జనాభాలో సగటు కేసులు భారతదేశంలో 1152; ప్రపంచంలో 2209*
- *అమెరికా సగటు 13,798; బ్రెజిల్ సగటు 12,016; యూరప్ సగటు 3835*
- *ప్రతీ మిలియన్ జనాభాలో మరణాల రేటు ప్రపంచ సగటు 86.1; భారతదేశం సగటు 25*

**ఆధారం : ప్రపంచ ఆరోగ్య సంస్థ**

## వాక్సినేషన్ కోసం ప్రధానమంత్రి నాలుగు మార్గదర్శక సూత్రాలు

మొదటిది: కరోనా సోకే ప్రమాదం అధికంగా ఉన్న డాక్టర్లు, నర్సులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, మొదటి వరుసలో నిలిచి పోరాడుతున్న నాన్ మెడికల్ పోరాట యోధులు, తీవ్ర ముప్పు ఎదుర్కొంటున్న వారికి వాక్సినేషన్

రెండవది: ఎవరికైనా ఎక్కడైనా వాక్సినేషన్

మూడు: వాక్సినేషన్ అందరికీ అందుబాటు ధరల్లో సార్వత్రికంగా ఉండాలి.

నాలుగు: వాక్సిన్ ఉత్పత్తిని టెక్నాలజీ సహాయంతో పర్యవేక్షించాలి.

# కరోనా సమయంలో జీవితం

**ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ఆలోచనలు జీవితంలోని భిన్న కోణాలను తాకాయి. జీవితం అనేది బి (జననం) నుంచి డి (మరణం) మధ్యలో సాగే ప్రయాణమని, ఆ రెండింటికీ మధ్యన సి ఉంటుందని అంటే జీవితంలో మనం చేసుకునే ఎంపికలే జీవితాన్ని అర్థవంతంగా మార్చుతాయని ఆయన చెప్పారు.**



కోవిడ్-19పై పోరాటానికి ఏం చేయాలన్న విషయంలో యావత్ ప్రపంచానికి ఎలాంటి క్లూ లేని సమయంలో భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆ మహమ్మారిని అదుపు చేయడంలో ఎంతో సహాయకారిగా నిలిచింది.కరోనా సమయంలో తన అనుభవాలు, ఆలోచనలన్నింటినీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు పంచుకున్నారు. జీవిత ప్రయోజనాలను నిర్వచించుకుని, వాటికి అనుగుణంగా జీవించడంలోను, అవసరాన్ని బట్టి వాటిలో మార్పులు చేసుకుంటూ జీవితం కొనసాగించడంలోను ఏర్పడే అనుభవాల ఆధారంగా తీసుకునే చర్యల సమాహారమే జీవితమని వాటిలో ఆయన చెప్పారు. జీవితం అనేది బి (పుట్టుక) నుంచి డి (మరణం) మధ్యన సాగే ప్రయాణమని, ఆ రెండింటి మధ్యన సి (అర్థవంతంగా జీవితం సాగించేందుకు తీసుకునే ఎంపికలు) ఉంటాయని ఆయన వివరించారు. ఈ దిగువ అంశాల ఆధారంగా దాన్ని మనం పరీక్షించుకుందాం.

### కోవిడ్-19 మహమ్మారి మూల కారణాలను మీరు గుర్తించారా?

ఈ భూమండలానికి మన అవసరం లేదు. మనకే భూమండలం అవసరం. కాని భూమండలం అంతా కేవలం మానవుల సంపూర్ణమైన ఆస్తి అన్నట్టుగా ప్రవర్తించడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బ తినడమే పలు రకాల ప్రతికూలతలకు దారి తీస్తోంది. మీరు అంగీకరిస్తారా?

### "కరోనాకు ముందు కాలం"లో జీవనం సాగించిన విధంగా అవసరమైన సవరణలు చేసుకునేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా?

"జీవితానికి సర్వం సంపదే, ముగింపు సైతం అదే అన్న ఆలోచన" తప్పు అని కోవిడ్ మనకి బోధించింది. ఇప్పుడు సంపద కన్నా ముందు స్థానంలోకి ఆరోగ్యం వచ్చింది. ఉదాహరణకి ఆహారాన్ని ఆనందకారకంగా కాకుండా జీవితం స్థిరంగా కొనసాగించేందుకు ఒక ఔషధంగా మనం తీసుకోవాలి.

### జీవిత ప్రయోజనాన్ని, అర్థాన్ని మీరు పునర్ నిర్వచించుకున్నారా?

మంచి జీవితం, గౌరవప్రదమైన ఉద్యోగం, ఉద్యోగం చేసే జీవిత భాగస్వామి, కాన్వెంట్ కి వెళ్లే పిల్లలు, సర్వ సౌకర్యాలే జీవితాన్ని అర్థవంతం చేయవు. సామాజిక జీవులం కావడం వల్ల మనం ఎవరితో కలిసి నివశిస్తున్నామో వారందరి అభ్యుదయం కోసం తీసుకునే ఉమ్మడి చర్యల పైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కరోనా సమయంలో మీరు దాన్ని గుర్తించారా?

### మీ పాత్రల పోషణలో ఉన్న వ్యత్యాసాలను మీరు గుర్తించారా?

కట్టడి సమయంలో మీకు దూరంగా నివశిస్తున్న మీ

తల్లిదండ్రులు, బంధువులను ఎంత తరచుగా పలుకరించారు? గ్రామంలో, పాఠశాలలో మీ సహాధ్యాయులు, అవసరంలో మిమ్మల్ని ఆదుకున్న మీ స్నేహితుల గురించి మీరు ఆలోచించారా? ఎదుగుతున్న కొద్దీ మీ పిల్లల్లో వస్తున్న మార్పులు, వారి ఆందోళనల గురించి మీకు ఎంతవరకు తెలుసు, ఈ కట్టడి సమయంలో మీతో వారు ఎక్కువ సమయం గడుపుతున్న కాలంలో వారికి ఏ విధమైన కౌన్సిలింగ్ ఇచ్చారు? ఈ కోణాల్లో మీరు ఎంత సంతృప్తిగా ఉన్నారు?

**కరోనా నుంచి వచ్చిన అనుభవాల ఆధారంగా మరో ఉపద్రవాన్ని ఎదుర్కొనేందుకు మీరు సంసిద్ధంగా ఉన్నారా?**

మెడిటేషన్, యోగా, శారీరక వ్యాయామాలు, ఆరోగ్య అలవాట్లు, సామాజిక దూరం పాటిస్తూ కూడా అందరితో అనుసంధానత కలిగి ఉండడం ఇప్పుడు ముందువరుసలోకి వచ్చి చేరాయి. నేటి జీవనానికి భిన్నంగా కష్ట కాలంలో జీవనం సాగించడానికి సంసిద్ధంగా ఉండడం అవసరమన్న

**మహాత్మాగాంధీ ఇలా అన్నారు**

**"నిజాయతీగా జీవించడం, నిజాయతీగా ఆలోచించడం, నిజాయతీగా వ్యవహరించడం జీవిత ప్రధాన లక్ష్యాలు. రేపే మరణిస్తాం అన్నట్టుగా జీవించాలి, ఎప్పటికీ జీవిస్తాం అన్నట్టుగా నేర్చుకోవాలి"**



విషయం ప్రముఖంగా బయటపడింది. మిమ్మల్ని మీరు అందుకు సంసిద్ధం చేసుకున్నారా, మీరు అవసరమైనంత నమ్మకం కూడగట్టుకున్నారా?

**జీవిత "ధర్మాన్ని" మీరు పట్టుకున్నారా?**

జ్ఞాన సముపార్జన, "ఏది ఒప్పు, ఏది తప్పు" అనే విచక్షణతో కూడిన ధర్మాన్ని ఆచరించడం నియమబద్ధమైన జీవితానికి మౌలిక సిద్ధాంతాలు. "నిజాయతీగా జీవించడం, నిజాయతీగా ఆలోచించడం, నిజాయతీగా వ్యవహరించడం జీవిత ప్రధాన లక్ష్యాలు. రేపే మరణిస్తాం అన్నట్టుగా జీవించాలి, ఎప్పటికీ జీవిస్తాం అన్నట్టుగా నేర్చుకోవాలి" అని మహాత్మాగాంధీ చెప్పారు.సంకల్పశుద్ధితో మీరు దాన్ని పునరాలోచించుకున్నారా? మార్గదర్శకం కోసం మీరు ఎవరైనా గురువును ఆశ్రయించారా?

**జీవితంలో ఆధ్యాత్మికత కోణాన్ని మీరు అభ్యాసం చేసేందుకు సంసిద్ధులయ్యారా?**

"మీ ఆలోచనలే మిమ్మల్ని తీర్చి దిద్దుతాయి. అందుకే మీ ఆలోచనల పట్ల జాగ్రత్త వహించండి" అని స్వామి వివేకానంద అన్నారు. ప్రస్తుత మహమ్మారి మూలాల గురించి ఎవరైనా ఆలోచిస్తే జీవితం అనేది యాంత్రిక జీవనం కన్నా ఎంతో ఉన్నతమైనదని అర్థం అవుతుంది. అదే జీవితంలో ఆధ్యాత్మిక కోణం. ఆ అవసరాన్ని మీరు గుర్తించారా, అంతర్గతంగా ఆ భావన ఏర్పడిందా?

**ఈ కట్టడి సమయంలో జీవితంలో ఏం పోగొట్టుకున్నది మీరు గుర్తించారా?**

వైపరీత్యానికి ఎంతవరకు బాధ్యులు, కల్లోలిత సమయంలో జీవితంలో ఏది పోగొట్టుకున్నారన్నది ప్రతి ఒక్కరూ గుర్తించాలి. అలాంటి వ్యత్యాసాలను, వాటికి కారణాలను గుర్తించినట్టయితే భవిష్యత్తుకి సహాయకారిగా ఉంటుంది. కరోనా సమయంలో జీవనం సాగిస్తున్న రోజుల్లో ఆ వ్యత్యాసాలను గుర్తించేందుకు మీరు ఏమైనా ప్రయత్నం చేశారా?

**సమానతలు, అసమానతల సమాహారమే జీవితం అన్నది మీరు గుర్తించారా?**

మనం సమానంగా పుట్టి అసమానంగా అంతం అవుతున్నాం. నిర్దిష్టమైన కారణాల వల్ల సమాజంలో అసమానతలు పెరిగిపోయాయన్న విషయం ఈ కల్లోలం బయటపెట్టింది. ఈ వ్యత్యాసాల ప్రభావాన్ని, వాటి కారణాలను మీరు గుర్తించి వాటి పట్ల సానుభూతితో మీ వంతు కృషి చేస్తున్నారా?

**ఈ మహమ్మారి ఒక వైపరీత్యమా లేక దిద్దుబాటా?**

దాన్ని ఒక దిద్దుబాటుగానే మనం చూడాలి. దాన్ని ఆధారం చేసుకుని రాబోయే సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు మనం సిద్ధం కావాలి. ఇలాంటి వైపరీత్యం మరొకటి రాకుండా నివారించుకునే విధంగా మన జీవిత ప్రయోజనాన్ని తిరిగి రచించుకోవాలి. ఈ విషయంలో మీ అవగాహన ఏమిటి?

పైన ప్రస్తావించిన 10 అంశాల ప్రశ్నావళి, వాటి అందులో పొందుపరిచిన అంశాలు కేవలం ఊహాత్మకమైనవి. మనం మరింత ఆత్మపరిశీలన చేసుకోవాలి. మనలోని భావాలన్నింటినీ కరోనా సమయంలో ఆలోచనల రూపంలో అందరితో పంచుకోవాలి. అది ఎంతో ఉపయోగకారి అవుతుంది. మనందరం ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుని ముందుకు సాగేలా చేయాలన్నదే ఈ విధంగా "నాలోని ఆలోచనలు" రాయడం వెనుక ప్రధాన ప్రయోజనం.

**మనం ఆలోచనలు మార్చుకుందాం, భారత్ ను మార్చుదాం.**

**దీని పూర్తి పాఠం లో చూడండి. : https://www.facebook.com/167328870501701/posts/729270730974176/**



# "ఐక్యరాజ్య సమితిలో సంస్కరణల అవసరాన్ని నొక్కి వక్కాణించిన ప్రధాన మంత్రి"

**కోవిడ్-19 నేపథ్యంలో ప్రపంచ సమీకరణలు త్వరితంగా మారుతున్నాయి. అభివృద్ధికి ఒక కొత్త కోణాన్ని అది ఆవిష్కరించింది. సంస్కరించిన బహుళ భాగస్వామ్య వ్యవస్థ ఒక్కటే దానికి సమాధానం.**

ఫైల్ ఫోటో : 2019లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో ప్రసంగిస్తున్న ప్రధానమంత్రి

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సారథ్యంలో భారత్ దౌత్యపరంగా గత ఆరు సంవత్సరాల కాలంలో ఎంతో ఘనత సాధించింది. కోవిడ్-19 మహమ్మారి ప్రపంచ గతిని పూర్తిగా మార్చివేసి ప్రపంచంలో కొత్త దారులకు ద్వారాలు తెరిచింది. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఎకోసాక్ సమావేశంలో మాట్లాడుతూ బహుళ భాగస్వామ్యం ద్వారానే స్థిరమైన శాంతి, సుసంపన్నతలు సాధించగలమని భారతదేశం ప్రగాఢంగా నమ్ముతున్నట్టు ప్రధానమంత్రి చెప్పారు. "మనం ఉమ్మడి సవాళ్లు దీటుగా ఎదుర్కొనడానికి, మన ముందున్న ఉమ్మడి లక్ష్యాలు సాధించడానికి అందరం చేతులు కలపాలి. సంస్కరించిన ఐక్యరాజ్య సమితి మార్గనిర్దేశంలో సంస్కరించిన బహుళ భాగస్వామ్యం ద్వారా మాత్రమే మానవాళి ఆకాంక్షలను మనం సాధించుకోగలం" అని ప్రధానమంత్రి అన్నారు.

"ఐక్యరాజ్య సమితి 75వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్న ఈ సమయంలో ఈ బహుళ భాగస్వామ్య వ్యవస్థను సంస్కరించాలని మనందరం ప్రతిన చేద్దాం. దాని అవసరాన్ని పెంచడం, సమర్థతను మెరుగుపరచడం, సరికొత్త మానవ కేంద్రీకృత ప్రపంచీకరణను దానికి ప్రాతిపదికగా చేసుకోవడం కోసం మనందరం కృషి చేయాలి" అంటూ "రెండో ప్రపంచ యుద్ధం సృష్టించిన విధ్వంస జ్వాలల నుంచి ఐక్యరాజ్య సమితి ఆవిర్భవించింది. ఈ రోజు ఈ మహమ్మారి సృష్టించిన విధ్వంసం సమితి పునరుజ్జీవానికి, సంస్కరణలకు హేతువు కావాలి" అని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు.

"ప్రస్తుతం నెలకొన్న కీలక సమయంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి భారతదేశం ఎన్నికయింది. ప్రపంచ శాంతి సామరస్యాలను కాపాడడం, సామాజిక-ఆర్థిక సమానత్వం మెరుగుపరచడం, ప్రకృతి సమతుల్యతను పరిరక్షించడం వంటి అంశాల పట్ల కట్టుబాటుతో ఐక్యరాజ్య సమితి అజెండాకు మద్దతు ఇవ్వడంలో భారత్ తన వంతు పాత్ర పోషిస్తుంది" అని ప్రధానమంత్రి చెప్పారు.

# ప్రపంచ వ్యవహారాలలో భారత్ కీలక పాత్ర పోషించాలి

**ఎకోసాక్ సదస్సులో ప్రధానమంత్రి ప్రసంగం ముఖ్యాంశాలు**

- మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా దేశంలోని 6 లక్షల గ్రామాలకు సంపూర్ణ పారిశుధ్య కవరేజి అందుబాటులోకి వచ్చింది.
- గత ఐదు సంవత్సరాల కాలంలో 110 మిలియన్ మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. గ్రామీణ పారిశుధ్యం 38% నుంచి 100 శాతానికి పెరిగింది.
- ప్రాథమిక, మాధ్యమిక విద్యాస్థాయిల్లో లింగ సమానత్వ సాధన జరిగింది. గ్రామీణ భారతంలో 70 మిలియన్ మహిళలు జీవనోపాధి కార్యక్రమం కింద స్వయం



సహాయక బృందాల్లో సభ్యులుగా ఉన్నారు. ఒక మిలియన్ మందికి పైగా మహిళలు స్థానిక ప్రభుత్వాల్లో ప్రతినిధులుగా ఎన్నికయ్యారు.

- గత 6 సంవత్సరాల కాలంలో 400 మిలియన్ బ్యాంకు ఖాతాలు ప్రారంభించగా వాటిలో 220 మిలియన్ మహిళల యాజమాన్య ఖాతాలే.
- ఆర్థిక సమ్మిళితత్వం కోసం సాంకేతిక పరిజ్ఞానం శక్తిని ఉపయోగించుకోవడం జరిగింది. ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు నంబర్, బ్యాంకు ఖాతా, మొబైల్ నంబర్ అందుబాటులో తీసుకురాగలిగాం. దీని వల్ల 700 మిలియన్ పైగా ప్రజలకు డిబిటి విధానంలో 150 బిలియన్ డాలర్లకు పైగా ఖాతాల్లో జమ చేసే అవకాశం కలిగింది.
- ఆహార భద్రతా కార్యక్రమాలు 813 మిలియన్ పౌరులకు అందుబాటులోకి వచ్చాయి.
- "అందరికీ ఇల్లు" పథకం కింద 2022 నాటికి 40 మిలియన్ కొత్త ఇళ్ల నిర్మాణం జరుగుతోంది.
- ఆయుష్మాన్ భారత్ పథకం కింద 500 మిలియన్ ప్రజలకు కవరేజి కలిగింది. కోవిడ్-19పై పోరాటం సమయంలో కూడా మన గ్రామీణ స్థాయి ఆరోగ్య వ్యవస్థ ప్రపంచంలోనే అత్యుత్తమ రికవరీ రేటును సాధించేందుకు సహాయకారిగా నిలిచింది. 2025 నాటికి టిబిని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా దేశం పురోగమిస్తోంది.
- గత కొద్ది సంవత్సరాల కాలంలో ప్రతీ ఏటా 38 మిలియన్ టన్నుల కార్బన్ వ్యర్థాలను తగ్గించడం సాధ్యమయింది. గ్రామీణ విద్యుదీకరణ, 80 మిలియన్ నిరుపేద గృహాలకు స్వచ్ఛమైన వంట ఇంధనం సరఫరా ద్వారానే ఇది సాధ్యమయింది.
- 2030 నాటికి 450 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనం ఉత్పత్తి, 26 మిలియన్ హెక్టార్ల బీడు భూముల పునరుద్ధరణ లక్ష్యంగా నిర్దేశించుకున్నాం.
- ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేసేందుకు ఒక కార్యక్రమం చేపట్టాం. అంతర్జాతీయ సోలార్ అలయన్స్ ఏర్పాటు కూడా వాతావరణ కార్యాచరణలో మా అంతర్జాతీయ కట్టుబాటుకు ఆచరణీయ నిదర్శనం.
- ప్రాంతీయంగా ఎలాంటి వైపరీత్యాలు ఏర్పడినా - ఎల్లప్పుడూ అవసరంలో ఆదుకునే మిత్రునిగా- మొట్టమొదట స్పందించే దేశాల్లో భారత్ ఒకటి. భూకంపాలు, తుపానులు, మానవకృత లేదా ప్రకృతి ప్రేరేపిత వైపరీత్యం ఏదైనా కావచ్చు ఉత్సాహం, సంఘీభావంతో భారత్ స్పందించింది.
- కోవిడ్-19 పై ఉమ్మడి పోరాటంలో భాగంగా 150కి పైగా దేశాలకు భారత్ వైద్య సహాయం, ఇతరత్రా సహాయం అందించింది. సార్క్ కోవిడ్ ఎమర్జెన్సీ నిధిని కూడా ఏర్పాటు చేసింది. ■

ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇది సరైన సమయం : ప్రధాన మంత్రి

ఇండియా ఐడియాస్ శిఖరాగ్ర సదస్సు ప్రారంభ సమావేశంలో కీలకోపన్యాసం చేస్తూ భారతదేశంలో పెట్టుబడులకు ఇది సరైన సమయం అని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ అన్నారు. ఈ శిఖరాగ్ర సదస్సును "మరింత మెరుగైన భవిష్యత్తు నిర్మాణం" అనే థీమ్ తో అమెరికా-భారత వ్యాపార మండలి (యుఎస్ఐబిసి) నిర్వహించింది. ప్రపంచ బ్యాంకు "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" ర్యాంకింగ్ లలో భారతదేశం స్థానం మరింత మెరుగుపడిన విషయం ప్రధానమంత్రి ప్రస్తావించారు. ప్రతీ ఏడాది భారతదేశం ఎఫ్ డిఐల ఆకర్షణలో కొత్త రికార్డు నెలకొల్పుతూనే ఉన్నదని, 2019-20లో భారత్ కు 74 బిలియన్ డాలర్ల ఎఫ్ డిఐలు వచ్చాయని, ముందు ఏడాదితో పోల్చితే ఇది 20 శాతం అధికమని ఆయన అన్నారు. ప్రస్తుత మహమ్మారి కల్లోల సమయంలో కూడా ఈ ఏడాది ఏప్రిల్-జూలై నెల మధ్య కాలంలో భారత్ 20 బిలియన్ డాలర్ల ఎఫ్ డిఐలను ఆకర్షించిందని ఆయన నొక్కి చెప్పారు.

- భారతదేశం ఎదుగుతోందంటే ఇతర దేశాలతో వ్యాపారావకాశాలు పెరుగుతున్నాయని అర్థం.
- ఫార్మా, ఎనర్జీ, వ్యవసాయ రంగాల్లో పెట్టుబడులకు అమెరికన్ కంపెనీలను భారత్ ఆహ్వానిస్తోంది.
- నిరుపేదలు, నిరాదరణకు గురవుతున్న వారు మా అభివృద్ధి అజెండాకు కీలకం. "వ్యాపార నిర్వహణలో సరళత్వం" (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ఎంత ప్రధానమో "జీవన సరళత్వం" (ఈజ్ ఆఫ్ లివింగ్) కూడా అంతే ప్రధానం.
- దేశీయంగా ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడం ద్వారా మాత్రమే అంతర్జాతీయ ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకోవడం సాధ్యమవుతుంది.
- ప్రస్తుతం దేశంలో అర బిలియన్ క్రియాశీలమైన ఇంటర్నెట్ వినియోగదారులున్నారు. అర బిలియన్ కనెక్టెడ్ ప్రజలున్నారు. ■

ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## ఇండియా, ఇయు శాస్త్రీయ సహకారం పునర్ నవీకరణ




భారత, యూరోపియన్ దేశాల మధ్య నెలకొన్న శాస్త్రీయ సహకారాన్ని మరో ఐదు సంవత్సరాలు 2020-2025 పొడిగించుకునేందుకు వీలుగా దాన్ని రెన్యూ చేసుకోవాలని (పునర్ నవీకరణ) ఉభయ వర్గాలు సమ్మతించాయి. 15వ భారత-ఇయు శిఖరాగ్ర సదస్సులో ఈ అంగీకారం కుదిరింది. ఈ శిఖరాగ్రంలో భారత్ కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సారథ్యం వహించగా యూరోపియన్ యూనియన్ ప్రతినిధివర్గానికి యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ చార్లెస్ మైకేల్, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ సారథ్యం వహించారు. పరిశోధన, ఇచ్చిపుచ్చుకునే ప్రాతిపదికపై పరస్పర ప్రయోజనం కలిగించే నవకల్పనల విభాగంలో సహకారం మరింతగా ప ఎంచుకోవాలని భారతదేశం, ఇయు అంగీకరించాయి. 2001లో కుదిరిన భారత-ఇయు శాస్త్ర, సాంకేతిక ఒప్పందానికి మే 17 కాలం చెల్లిపోయింది.

ఉభయ వర్గాలు రాబోయే రోజుల్లో ఈ ఒప్పందం పునర్ నవీకరణ ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయించాయి. పరిశోధన, నవకల్పనల రంగాల్లో గత 20 సంవత్సరాలుగా నెలకొన్న విస్తృత సహకారాన్ని ప్రశంసించాయి అని ఈ సందర్భంగా విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో తెలిపాయి. ■

ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.

"భారతదేశం ప్రపంచ మానవాళిలో ఆరో వంతు ప్రజలు గల దేశం. మా బాధ్యతలు మాకు తెలుసు. అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారతదేశం విజయం సాధించినట్టయితే ప్రపంచ స్థాయి లక్ష్యాలు సాధించడానికి కూడా అది సహాయపడుతుందన్న విషయం మాకు తెలుసు. అందుకోసమే మా రాష్ట్రాలు, మా స్థానిక ప్రభుత్వాలు, మా పౌర సమాజం, మా ప్రజలు అందరినీ భాగస్వాములను చేస్తూ మేం సమ్మిళిత బాట తీసుకున్నాం. "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" అన్నదే మేం అనుసరించే మార్గం. "ప్రతీ ఒక్కరి అభివృద్ధికీ, ప్రతీ ఒక్కరి విశ్వాసంతో అందరూ" అని దాని అర్థం. ఏ ఒక్కరూ వెనుక వరుసలో ఉండేలా వదిలిపెట్టకూడదు అన్న ఎస్ డిజి సిద్ధాంతంలోనే అది ప్రతిధ్వనిస్తుంది. పోషకాహారం కావచ్చు, ఆరోగ్యం, విద్య, విద్యుత్, ఇల్లు ఏదైనా కావచ్చు సమ్మిళితత్వానికి పట్టం కట్టే కార్యక్రమాలతో మంచి పురోగతి సాధిస్తున్నాం" అని ఆయన వివరించారు. ■

# స్వయం సమృద్ధ భారత్

## కల నెరవేరే దిశగా

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ రూ. 20 లక్షల్ని ప్రకటించిన తర్వాత పలు రంగాల్లో సానుకూల మార్పులు వస్తున్నాయి. వాటిని ఆర్థిక శాఖ మంత్రి సమీక్షించారు.**



సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకోవడమనేది ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రత్యేకత. ఎలాంటి సందేహాలకు, శషభిషలకు తావు లేకుండా కోవిడ్ -19 మహమ్మారి పరిస్థితిని అవకాశంగా మార్చుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దేశంలో నెలకొన్న కోవిడ్19 తాలూకు పరిస్థితులను ఎదుర్కోవడం కోసం మే 12, 2020న రూ. 20 లక్షల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రధాని ప్రకటించారు. ఇది దేశ జిడిపిలో పది శాతం. ఐదు ముఖ్యమైన అంశాలను పేర్కొంటూ స్వయం సమృద్ధ భారతదేశ సాధన కోసం ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు. ఆ ఐదు అంశాలు ఆర్థికరంగం, మౌలిక సదుపాయాల కల్పన, వ్యవస్థ, ఉజ్వలమైన జనాభా, డిమాండ్.


ప్రధాన మంత్రి ఇచ్చిన పిలుపు ప్రకారం ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీకి సంబంధించిన ఐదు భాగాల వివరాలను ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మే 13 నుంచి మే 17 వరకూ ఆమె ఈ వివరాలను ప్రజలకు అందించారు. జూన్ 16, 2020న మాట్లాడిన ప్రధాని ప్యాకేజీ కారణంగా ఆర్థిక రంగంలో వస్తున్న సానుకూల మార్పుల గురించి వివరించారు. గత కొన్ని వారాలుగా ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. విద్యుత్ వినియోగం, ఎరువుల అమ్మకాలు, ఖరీఫ్ లో విత్తనాలు వేయడం, ద్విచక్ర వాహనాల ఉత్పత్తి, రీటెయిల్ రంగంలో డిజిటల్ చెల్లింపులు, టోల్ వసూళ్లు, జి.ఎస్.టి వసూళ్లు మొదలైనవి పెరుగుతున్నాయని ఇది మంచి పరిణామమని ఆయన అన్నారు. అంతేకాదు, ఎగుమతులు తిరిగి పుంజుకున్నాయని అన్నారు. ఈ సంకేతాలన్నీ మనం మరింత వడివడిగా ముందడుగు వేయడానికి ప్రోత్సాహకంగా వున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

జాన్ బి ఔర్ జహా బి ( జీవితం మరియు జీవనోపాధి) అనే నినాదంతో, ఆత్మనిర్భర్ భారత్ అంటే దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడం, తద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయడమని ప్రధాని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి తాజాగా చేసిన సమీక్ష ప్రకారం కింద తెలియజేసిన రంగాల్లో ప్రగతి సాధించడం జరిగింది.

**రూ. 200 కోట్ల వరకూ అంతర్జాతీయ టెండర్లకు అనుమతి లేదు** స్థానికంగా వున్న ఎంఎస్ఎంఇ లకు భారీ స్థాయిలో ఉపశమనం కలిగిస్తూ ప్రస్తుతమున్న నియమాన్ని వ్యయ విభాగం సవరించింది. రూ. 200 కోట్ల వరకూ విలువగల ఏ పనికైనా గ్లోబల్ టెండర్లకు అనుమతి లేదు. క్యాబినెట్ సెక్రటరీ దగ్గర

*భారతదేశంలో ప్రతిభకు కొదవలేదు. సాయం అందించడానికి, నేర్చుకోవడానికి భారత్ సదా సిద్ధంగా వుంటుంది. రెండు వైపుల నుంచీ ఐకమత్యంగా జరిగే కృషి భారీగా లబ్ధి చేకూరుస్తుంది. భారతీయులు సహజంగా సంస్కరణవాదులు. సామాజికంగా కానీ, ఆర్థికంగా కానీ వచ్చిన ప్రతి సవాలును భారతదేశం సమర్ధవంతంగా ఎదుర్కొన్నట్టు చరిత్ర చెబుతోంది. సంస్కరణ స్ఫూర్తితోను, పునరుత్తేజంతోను భారతదేశం ఆ పని చేసింది. అదే స్ఫూర్తి ఇప్పుడు కూడా కొనసాగుతుంది.*

**- గ్లోబల్ వీక్ 2020 సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ**




| Serial no | Measures | | Rs (in crores) |
|---|---|---|---|
| 1. | Part – 1 | | 5,94,550 |
| 2. | Part – 2 | | 3,10,000 |
| 3. | Part – 3 | | 1,50,000 |
| 4. | Part – 4 & 5 | | 48,100 |
| | | Sub-Total | 11,02,650 |
| 5. | Earlier Measures including PMGKP | | 1,92,800 |
| 6. | RBI Measures (Actual) | | 8,01,603 |
| | | Sub-Total | 9,94,403 |
| | | GRAND TOTAL | 20,97,053 |

నుంచి ముందస్తు అనుమతి తీసుకుంటే తప్ప ఈ విషయంలో గ్లోబల్ టెండర్లు వుండవు.

### కంట్రాక్టర్లకు ఉపశమనం

కోవిడ్ -19 మహమ్మారి మరియు ఫోర్స్ మాజెయురె నిబంధన (ఎఫ్ఎంపి) అమల్లోకి రావడంవల్ల వ్యయ విభాగం విడుదల చేసిన సూచనల ప్రకారం మూడు నెలలకు తక్కువ కాకుండా ఆరు నెలలకు ఎక్కువ కాకుండా కాంట్రాక్ట్ పీరియడ్ ను విస్తరించడం జరిగింది. ఎలాంటి అపరాధ రుసుములు వుండవు.

### రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతుగా

రాష్ట్ర ప్రభుత్వాల కోరిక మేరకు కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆయా రాష్ట్రాలు తీసుకునే రుణాల పరిమితిని 2020-21 సంవత్సరానికిగాను 3 శాతా నుంచి 5 శాతానికి పెంచడం జరిగింది. ఈ నిర్ణయం కారణంగా రాష్ట్రాలకు రూ. 4. 28 లక్షల కోట్ల అదనపు వనరులు సమకూరుతాయి.

### పూచీకత్తు లేకుండానే ఎంఎస్ఎంఇ లకు రుణాలు

రాయితీతో కూడిన వడ్డీకి టెర్మ్ రుణాన్ని అందించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి 29 నాటికిగల రుణంలో 20 శాతాన్ని అదనపు వర్కింగ్ క్యాపిటల్ ఆర్థిక సాయంగా అందిస్తారు. రూ. 25 కోట్ల రుణం వుండి రూ. 100 కోట్ల టర్నోవర్ కలిగిన యూనిట్లకు ఈ సౌకర్యం అందుబాటులో వుంటుంది. ఈ రుణాలకు నూటికి నూరు శాతం ప్రభుత్వమే గ్యారంటీగా వుంటుంది. 45 లక్షల ఎంఎస్ఎంఇ లకు రూ. 3 లక్షల కోట్ల లిక్విడిటీని అందించడం జరుగుతుంది.

### ఎన్.బి.ఎఫ్.సి లకు పాక్షికంగా రుణ గ్యారంటీ పథకం 2.0

తక్కువ రేటు కలిగిన ఎన్.బి.ఎఫ్.సి లు, హెచ్.ఎఫ్.సి లు, ఇంకా ఇతర సూక్ష్మ ఆర్థిక సహాయ సంస్థల రుణాలను కవర్ చేయడానికిగాను అమలులో వున్న పిసిజి లను విస్తరించడం జరుగుతుంది. ప్రభుత్వ రంగంలోని బ్యాంకులకు 20 శాతం మొదటి నష్టం సావరిన్ గ్యారంటీని ప్రభుత్వమే అందిస్తుంది. రూ. 14 వేల కోట్ల పోర్ట్ ఫోలియో అమ్మకానికి ప్రభుత్వరంగ బ్యాంకులు అనుమతి ఇచ్చాయి. జులై 3, 2020 నాటికి తీసుకుంటే రూ. 6 వేల కోట్లకు అనుమతి/బేరాలు ఆడే దశలో వున్నాయి.

### అత్యవసర పరిస్థితుల్లో రైతులకు వర్కింగ్ క్యాపిటల్

కోవిడ్ -19 కాలంలో ఆర్.ఆర్.బి లు మరియు సహకార బ్యాంకులకు రూ. 30 వేల కోట్ల ప్రత్యేక రీఫైనాన్స్ సదుపాయాన్ని నాబార్డు కలగజేసింది. దీని ద్వారా 3 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది. పంట నూర్పిడి తర్వాత మరియు ఖరీఫ్ విత్తనాల సమయంలో వచ్చే రుణ అవసరాలకోసం ఈ సదుపాయం ఉపయోగపడుతుంది. రూ. 30 వేల కోట్లలో జులై 6, 2020 నాటికి రూ. 24, 876. 87 కోట్ల రుణాలను పంపిణీ చేయడం జరిగింది.

### టిడిఎస్/టిసిఎస్ రేట్ తగ్గింపు ద్వారా లిక్విడిటీ

ప్రత్యేకంగా పేర్కొన్న చెల్లింపులకు టిడిఎస్ రేట్ల తగ్గింపును ఆదాయపన్ను శాఖ ప్రకటించింది. అలాగే ప్రత్యేక టిసిఎస్ రేట్లను 25 శాతం తగ్గించారు. అయితే ఈ తగ్గింపు మే 14, 2020 నుంచి మార్చి 31, 2021 వరకూ చేసే లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుంది.

### ప్రత్యక్ష పన్నుల చర్యలు

ఏప్రిల్ 8 నుంచి జూన్ 30, 2020 వరకూ 20.44 లక్షలకు పైగా కేసుల విషయంలో సిబిడిటి రీఫండ్లను విడుదల చేసింది. ఈ రీఫండ్ల మొత్తం విలువ రూ. 62, 361 కోట్ల పైమాటే. డిసెంబర్ 31, 2020 వరకూ 'వివాద్ సే విశ్వాస్' పథకాన్ని విస్తరించారు.

### సులువుగా వ్యాపార నిర్వహణలో మెరుగుదల

ప్రస్తుతమున్న రూ. 1 లక్ష వున్న డిఫాల్ట్ మొత్తాన్ని సెక్షన్ 4, ఐబిసి, 2016 కింద రూ. 1 కోటికి పెంచుతూ కార్పొరేట్ వ్యవహారాల శాఖ నిర్ణయం తీసుకుంది.

### ఎన్.బి.ఎఫ్.సి లు / హెచ్.ఎఫ్.సి లు / ఎం.ఎఫ్.ఐ.ఎస్ ల కోసం ప్రత్యేక లిక్విడిటీ పథకం

కేంద్ర కేబినెట్ ఆమోదం తర్వాత ఎన్.బి.ఎఫ్.సి లు/హెచ్.ఎఫ్.సి ల కోసం ప్రత్యేక లిక్విడిటీ పథకాన్ని అమలు చేశారు. జులై 7, 2020 నాటికి రూ. 9, 875 కోట్ల ఆర్థిక సహాయం అర్థిస్తూ ఎస్.బి.ఐ.సి.ఏ.పి కి 24 దరఖాస్తులు వచ్చాయి. ఇవి పరిశీలన దశలో వున్నాయి. ■




# పేదలకు డిజిటల్ భాగస్వామ్యం

**దేశవ్యాప్తంగా 5682 స్టేషన్లలో రైల్ టెల్ రైల్ వైర్ వైఫై సేవలందుతుండడంతో ఆ సౌకర్యం అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఒక నెలలో 2.2 కోట్ల మంది వినియోగదారులు ఈ సౌకర్యాన్ని పొందుతూ దాదాపు 9 వేల టిబి డాటాను వినియోగించుకుంటున్నారు.**

భారతీయ రైల్వేలు అందిస్తున్న రైల్ టెల్ రైల్ వైర్ వైఫై సేవలు అనేక మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయి. కేరళ రాష్ట్రం ఎర్నాకులం రైల్వే స్టేషన్లో కూలీగా పని చేస్తున్న కె. శ్రీనాధ్ అనే వ్యక్తి ఈ సేవలను వినియోగించుకుంటూ కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో విజయం సాధించారు. అలాగే హెలెన్ అనే మహిళా ఆటో డ్రైవర్ కూడా రైల్వే వైఫై సౌకర్యంద్వారా లబ్ధి పొందారు. ఆమెది అందరి మనసుల్ని కదిలించే గాథ.

రైల్వే స్టేషన్లను డిజిటల్ కేంద్రాలుగా మార్చుతూ భారతీయ రైల్వేలు ఉచిత ఇంటర్ నెట్ వైఫై సేవలు అందిస్తున్నాయి. అందరినీ డిజిటల్ వ్యవస్థలో భాగస్వాములను చేస్తున్నాయి. ప్రధాని కన్న డిజిటల్ ఇండియా కలను సాకారం చేస్తున్నాయి. దీని లక్ష్యం ఏమంటే హాల్ట్ స్టేషన్లను మినహాయించి అన్ని రైల్వే స్టేషన్లలో వైఫై సౌకర్యాన్ని ఉచితంగా అందించడం.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5682 రైల్వే స్టేషన్లలో రైల్ టెల్ రైల్ వైర్ వైఫై సేవలను అందిస్తున్నారు. 2019-20 ఈ ఒక్క ఏడాదిలోనే 4 వేల స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రైల్వే స్టేషన్లలో వైఫై సౌకర్యాన్ని ఏర్పాటు చేయడమనేది సాధారణమైన విషయం కాదు. ఇది పెద్ద సవాల్. ముఖ్యంగా పెద్ద పెద్ద రైల్వేస్టేషన్లలో. బలమైన గోడల్లాంటి పలు అడ్డంకుల కారణంగా వై ఫై సిగ్నల్ ఆగిపోతుంటుంది. ప్రయాణకుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆయా రైల్వేస్టేషన్లను అక్కడి అవసరాలకు అనుగుణంగా నిర్మించి వుంటారు. అంతే కాదు కొన్ని చోట్ల రైల్వేస్టేషన్లను తాజా అవసరాలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టి పునర్ నిర్మిస్తుంటారు. ఇలాంటి అనేక సవాళ్ల కారణంగా ఉచిత వైఫై సౌకర్యం అందించడం చాలా కష్టంతో కూడుకున్న పని.

రైల్వేస్టేషన్లలో ఏర్పాటు చేసిన వైఫై సౌకర్యానికి వినియోగదారులనుంచి చక్కటి స్పందన లభిస్తోంది. ఈ మధ్య కాలంలో 2.2 కోట్ల మంది లాగిన్ అయి సేవలను పొందారు. సరాసరి తీసుకుంటే 9 వేల టిబి సమాచారాన్ని వినియోగదారులు పొందారు. ఆయా స్టేషన్లలో ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటూ హై డెఫినిషన్ (హెచ్.డి) వీడియోలను చూస్తున్నారు. సినిమాలను, పాటలను, వీడియో గేములను డౌన్లోడ్ చేసుకోవడమే కాకుండా చాలా మంది తమ ఆఫీసుకు సంబంధించిన పనిని ఆన్ లైన్ ద్వారా చేస్తున్నారు.

# సమూలమైన మార్పు దిశలో

రైల్ వైర్ వైఫై సౌకర్యాన్ని ఉపయోగించుకొని విజయాలు సాధించి తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకున్నవారి విజయగాథలకు కొదవ లేదు. కేరళ రాష్ట్రం ఎర్నాకులం స్టేషన్లో పని చేస్తున్నకె. శ్రీనాథ్ అనే రైల్వే కూలీ తన చదువులకోసం ఈ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. కూలీగా పని చేస్తూనే సమయం దొరికినప్పుడల్లా స్టడీ మెటీరియల్ డౌన్లోడ్ చేసుకొని పోటీ పరీక్షలకు తయారయ్యారు.


ఇక మరో విజయగాథ చూస్తే ఆమె పేరు హెలెన్. ఆటో డ్రైవర్గా పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. రైల్ వైర్ వారి వైఫై సౌకర్యం ఉపయోగించుకొంటూ పలు అంశాల్లో విజ్ఞానాన్ని ఆర్జించారు. అలా అప్డేట్ అవుతూ, స్కూలు విద్యనభ్యసించే తన పిల్లలకు పాఠాలు బోధించి వారికి చదువుల్లో సాయం చేశారు.

రైల్వే స్టేషన్లలో ఉచితంగా అందిస్తున్న వైఫై సౌకర్యం గ్రామీణ ప్రాంతాలవారికి వరంలా మారింది. కర్నాటక రాష్ట్రంలోని ఖానాపుర రైల్వేస్టేషన్ గ్రామీణ ప్రాంతంలో వుంది. ఇక్కడ శ్రీకాంత్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి ప్రతి రోజూ రైలుకోసం ఎదురు చూస్తున్న సమయంలో రైల్ వైర్ వైఫై ద్వారా యూట్యూబ్లోని ఆటోకాడ్ వీడియోలను చూసేవాడు. ఆ విధంగా విజ్ఞానాన్ని పెంచుకొని తన సివిల్ ఇంజినీరింగ్ డిగ్రీని పూర్తి చేశాడు.

ఇక హుబ్లి డివిజన్లోని ఓబులాపురం రైల్వేస్టేషన్ నుంచి ప్రయాణం చేసే రిజ్వాన్ అనే విద్యార్థి ఉచిత వైఫై ద్వారా స్టడీ మెటీరియల్ డౌన్లోడ్ చేసుకొని లబ్ధి పొందుతున్నాడు.

గుజరాత్ రాష్ట్రం బరేజాది నాందేజ్ స్టేషన్ నుంచి ప్రతి రోజూ ప్రయాణం చేసే మొహమ్మద్ అస్గర్ అనే విద్యార్థి ఉచిత వైఫై ద్వారా లబ్ధి పొందుతున్నట్టు చెబుతున్నారు. అతను ఈ సౌకర్యంద్వారా నెట్ బ్యాంకింగ్ సేవలను పొందుతున్నానని, సైబర్ కేఫ్కు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టాల్సిన అవసరం లేకుండానే పలు ఉపయోగకర యాప్స్ డౌన్లోడ్ చేసుకోవడం జరిగిందని అంటున్నాడు. ■




Scan these QR Codes to know about Railway WIFI experience

దేశవ్యాప్తంగా ఇంతవరకూ వైఫై సేవలను 5682 రైల్వే స్టేషన్లలో అందిస్తున్నారు. వీటిలో 70 శాతం స్టేషన్లు గ్రామీణ ప్రాంతాల్లో వున్నాయి. అక్కడి వినియోగదారులకు ఉచితంగా, వేగవంతంగా పని చేసే వైఫై సౌకర్యం లభిస్తోంది.

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా లభిస్తున్న ఈ వేగవంతమైన వైఫై సేవల కారణంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల మధ్యన వున్న తేడా తొలగిపోతోంది. ఆయా గ్రామీణ రైల్వే స్టేసన్లలో పని చేస్తున్నవారికి, ఆ స్టేషన్లద్వారా ప్రయాణం చేస్తున్నవారికి ఈ సౌకర్యం ఒక వరంలాగా మారింది. రైలు కోసం ఎదురు చూసే విద్యార్థులు ఆ సమయంలో తమ స్టడీ మెటీరియల్ డౌన్లోడ్ చేసుకుంటున్నారు. అక్కడి చిరు వ్యాపారులు డిజిటల్ లావాదేవీల ద్వారా లబ్ధి పొందుతున్నారు. నిత్యం ప్రయాణం చేసేవారు నూతన నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు.

2020 డిసెంబర్ నాటికి మరో 225 స్టేషన్లో వై ఫై సేవలను అందించబోతున్నారు. ఇక ఓఎఫ్ సి కనెక్టివిటీ లేని మిగతా రైల్వే స్టేషన్లలో 4 జి / 3 జి ద్వారా కనెక్టివిటీ కల్పిస్తారు. 50 స్టేషన్లలో ఈ సౌకర్యాన్ని ప్రయోగాత్మకంగా అందజేసి ప్రజల స్పందనను బట్టి దీన్ని ముందు ముందు కొనసాగించడమా లేదా అనేది అంచనా వేస్తారు. ■

అయోధ్యలో రామమందిరానికి ప్రధాని శంకుస్థాపన చేసిన ఘట్టం ప్రపంచ వ్యాప్తంగా ఉత్సవాలు

# కోట్లాది మంది కల

...రామ కార్యం చేయనిదే నాకు విశ్రాంతి ఎక్కడిది



ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్యలో 2020 ఆగస్టు 5న శ్రీ రామ జన్మభూమి మందిరం వద్ద భూమి పూజ చేశారు.





### భారతదేశ చరిత్రలో ఒక మహోన్నత అధ్యాయం

సాటి భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రామ భక్తులకు అభినందనలు తెలియజేస్తూ, ఈ చరిత్రాత్మక సందర్భంతో భారత్ లో ఒక మహోన్నత అధ్యాయం ప్రారంభమవుతోందని ప్రధాని అన్నారు.

దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరంలో ప్రజల త్యాగాలకు ఆగస్టు 15వ తేదీ ఎలా ప్రతీక అయిందో



## ప్రధాని ప్రసంగంలో ముఖ్యాంశాలు

- కూల్చివేత, పునర్నిర్మాణం అనే చక్రం నుంచి రామజన్మభూమి విముక్తి పొందింది. ఇప్పుడు గుడారాల స్థానంలో రామ్ లల్లా కు ఒక గొప్ప నిర్మాణం జరగబోతోంది.
- శ్రీరాముడు ఎప్పటికీ మన సంస్కృతికి పునాది. రామమందిరం మన సంస్కృతికి, శాశ్వతమైన విశ్వాసానికి, జాతీయ స్ఫూర్తికి, ఉమ్మడి సంకల్ప శక్తికి ఆధునిక చిహ్నం. రాబోయే తరాలకు అది స్ఫూర్తిదాయకం.
- ఆలయ నిర్మాణం కూడా అనేక రంగాలలో ఎన్నో అవకాశాలకు తెరతీస్తుంది. ఈ ప్రాంత ఆర్థిక పరిస్థితిలో మార్పు తెస్తుంది.
- పురాతన కాలంలో వాల్మీకి రామాయణం ద్వారా, మధ్యయుగంలో తులసీదాస్, కబీర్, గురునానక్ ల ద్వారా, వర్తమానంలో అహింస, సత్యాగ్రహాలకు శక్తిదాయకమైన మహాత్మాగాంధీ భజనల రూపంలో శ్రీరాముడు మనకు దారిచూపే దీపమయ్యాడు.
- రానున్న యుగాలలో మొత్తం మానవాళికే రామాలయం ఒక ప్రేరణగా పని చేస్తుంది.
- శ్రీరాముడు, రామమందిరం, మన పురాతన సంప్రదాయం యావత్ ప్రపంచానికీ చేరుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో రామ్ సర్క్యూట్ రూపుద్దుకుంటోంది.

ప్రధాని హనుమాన్ గర్హీ ఆలయ సందర్శన కోసం క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి

భూమి పూజ అనంతరం ప్రధాని ప్రసంగం కోసం క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి

### అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు

- ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం రామ జన్మభూమికి అనుకూలంగా తీర్పు చెప్పింది. అయోధ్యలో వివాదంలో ఉన్న మొత్తం 2.77 ఎకరాల భూమినీ రామ్ లల్లాకు ఇచ్చింది.
- ఒక ప్రత్యామ్నాయంగా ముస్లింలు మసీదు నిర్మించుకోవటానికి ఒక ప్రముఖమైన ప్రదేశంలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.
- దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న అయోధ్య భూవివాదాన్ని సుప్రీంకోర్టు ఒకేసారి నిరంతరాయంగా 40 రోజులపాటు విచారించి 2019 నవంబర్ 9న తీర్పు వెలువరించింది.





అదే విధంగా రామమందిరం కోసం అన్ని తరాల వారు అంకితభావంతో సాగించిన సుదీర్ఘ పోరాటానికి ఈ రోజు ప్రతీకగా నిలుస్తోంది అన్నారు.

కోట్లాది మంది రామభక్తుల విశ్వాసానికి, పట్టుదలకు ఈ రోజు ఒక నిదర్శనమని ప్రధాని అన్నారు. నిరుడు గౌరవ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించినప్పుడు గౌరవంగా, హుందాతనంతో, సంయమనం పాటిస్తూ, అందరి మనోభావాలనూ దృష్టిలో ఉంచుకుంటూ స్పందించిన విధంగానే నేడు కూడా దేశ ప్రజలందరూ అదే హుందాతనం, సంయమనం ప్రదర్శిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

### పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వానికి పునాది

పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వం అనే పునాది మీద ఆలయ నిర్మాణం జరగాలని ప్రధాని పిలుపునిచ్చారు. అందరితో, అందరి విశ్వాసంతో అందరి అభివృద్ధిని సాధించాల్సి ఉందన్నారు. అప్పుడే నమ్మకమైన 'ఆత్మ నిర్భర్ భారత్' రూపుదిద్దుకుంటుందన్నారు. శ్రీరాముడి సందేశాన్ని నొక్కి చెబుతూ, ఎలాంటి ఆలస్యమూ లేకుండా మనం ముందడుగు వేయాలని ఆ సందేశాన్ని దేశం అనుసరించాలని కోరారు. ■



# ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా ప్రఖ్యాత కేదార్ నాథ్ పుణ్యక్షేత్ర పునరుద్ధరణ

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కేదార్ నాథ్ పునర్ నిర్మాణ పనులను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ సమీక్షించారు. ఈ పుణ్యక్షేత్రంలోని ముఖ్యమైన ప్రాంతాల నిర్మాణంతోపాటు ఇక్కడ భక్తులకు అందించే సౌకర్యాల తీరు తెన్నులగురించి కూడా విపులంగా సమీక్షించారు. శుభప్రదమైన శ్రావణ మాసంలో జులై 15న కేదార్ నాథ్ పుణ్యక్షేత్ర పునర్ నిర్మాణ పనుల సమీక్ష చేశారు. ఈ పనులకు సంబంధించి జూన్ 10న కూడా ప్రధాని సమీక్ష చేసిన విషయం తెలిసిందే.

కేదార్ నాథ్ పుణ్యక్షేత్ర పవిత్రతను పెంపొందించడం, జగద్గురు ఆది శంకరాచార్యులవారి సమాధి స్థల అభివృద్ధి, స్వచ్ఛత నిర్వహణ, అభివృద్ధి పనులను విస్తృతపరచడం తదితర అంశాలపైన ఈ సమీక్షలో చర్చించడం జరిగింది. గౌరికుండ్ -కేదార్ నాథ్ దారిలో భక్తులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసే అంశం, సాంకేతికతద్వారా పుణ్యక్షేత్ర చారిత్రాత్మక, సాంస్కృతిక ప్రాధాన్యతను తెలియజేయడం తదితర అంశాలపైన కూడా ఈ సమీక్ష సమావేశం కొనసాగింది.

దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగాలలో కేదార్ నాథ్ పుణ్యక్షేత్రం ఒకటి. ఉత్తరాఖండ్ రాష్ట్రం రుద్రప్రయాగ్ జిల్లాలోని మందాకిని నదీ తీరాన ఈ పుణ్యక్షేత్రం వుంది. ఈ ఆలయం 8వ శతాబ్దికి చెందినది.

ఈ సమీక్ష సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. కేదార్ నాథ్ స్వామిని దర్శనం చేసుకోగానే భక్తులకు ఎక్కడలేని అపరిమితమైన శక్తి వస్తుంది. ఆలయ పునరుద్ధరణకు సంబంధించి వివరణాత్మక సమీక్ష చేయడం జరిగింది. పుణ్యక్షేత్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలియజేసే ఏర్పాట్లను గౌరికుండ్ కేదార్ నాద్ మార్గంలో తప్పకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాంటి అనేక ఇతర ఏర్పాట్లు చేస్తామని ఆయన తన ట్వీట్ లో తెలిపారు.

పుణ్యక్షేత్రంలో పరిశుభ్రమైన పరిసరాలు వుండేలా చూడాలని సమగ్రమైన అభివృద్ధిని చేపట్టాలని ఇది కేదార్ నాథ్ ఆలయ ఆధ్యాత్మికత శోభిల్లేలా, ఆది శంకరాచార్యుని సమాధి పవిత్రతకు ఎలాంటి భంగంవాటిల్లకుండా వుండేలా చూడాలని సమీక్షలో చర్చించినట్టు ప్రధాని తన ట్వీట్లో వివరంగా తెలిపారు. బాబా ఆశీస్సులతో కేదార్ నాథ్ పుణ్యక్షేత్ర అలౌకిక శక్తి మరింతగా వర్ధిల్లుతుందనే పూర్తి విశ్వాసం తనకు వుందని ఆయన ఈ ట్వీట్లో అన్నారు. ■

## ప్రగతి నివేదిక

- ఆది శంకరాచార్యుని సమాధి నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి పూర్తవుతాయి.
- మందాకిని నదిపై నిర్మించే వంతెన నిర్మాణం 2021 మార్చి 31నాటికి పూర్తవుతుందని అంచనా.
- పుణ్యక్షేత్రానికి చుట్టుపక్కలగల మూడు గుహలు 2020 సెప్టెంబర్ నాటికి పూర్తవుతాయి.
- భైరవ ఆలయ మార్గంలోని వంతెన నిర్మాణం పూర్తయింది.

**( మీడియా నివేదికలు)**

RNI No. :
DELTEL/2020/78829

August: 15-31, 2020

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22 , WPP NO U (S)-94/Provisionally, posting at BPC, MEGHDOOT BHAWAN, NEW DELHI-110 001 On 13,14 advance Fortnightly, New Delhi-3 (Publishing Date August 10, 2020, Pages 40)



# రఫేల్ యుద్ధ విమానాలకు ఘన స్వాగతం

బహుళ పాత్రలను నిర్వహించే రఫేల్ యుద్ధ విమానాలు ఐదు జులై 29, 2020న అంబాలా విమానాశ్రయానికి చేరుకున్నాయి. మొదటి బ్యాచ్ కు చెందిన విమానాలివి. వీటి రాకతో భారతదేశ వైమానిక శక్తి వ్యూహాత్మకంగా బలోపేతం పొందింది.

పూర్తి ప్రసంగం కోసం క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయండి

Telgu Issue 4

**Published & Printed by: Satyendra Prakash**, DG, BOC on behalf of Bureau of Outreach and Communication

**Editor: Kuldeep Singh Dhatwalia**, PDG, PIB, New Delhi

Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003

**Printed at** Infinity Advertising services Pvt.Ltd. FBD-One Corporate Park, 10th floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003

**RNI No. :
DELTEL/2020/78829**